జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 189 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -04 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

ఈసారి హిందీ భాషపై స్పందించిన ఉదయనిధి స్టాలిన్

- హిందీ భాషకు తమిళనాడు వ్యతిరేకం కాదు కానీ దాన్ని బలవంతంగా రుద్దడానికే వ్యతిరేకమని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి
- బలవంతంగా భాషను రుద్దడానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చినవే ద్రవిడ ఉద్యమాలు
- భాష, సంస్కృతిని రక్షించుకోవడానికి ఐక్య ఉద్యమాలు అవసరం అని పేర్కొన్న ఉదయనిధి

యూపీ సీఎం యోగిని చంపేస్తాం.. ముంబై పోలీసులకు బెదిరింపు కాల్



- పది రోజుల్లోగా సీఎం పదవికి రాజీనామా చేయాలని వార్నింగ్
- లేదంటే బాబా సిద్దిఖీ తరహాలోనే ప్రాణాలు కోల్పోతాడన్న ఆగంతకుడు
- ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ కాల్

ఎస్సైని కాల్చి చంపిన కానిస్టేబుల్... మణిపూర్ లో ఘోరం

- ఇద్దరి మధ్య వాగ్వాదం..
- కాల్పులు జరిపిన కానిస్టేబుల్
- స్పాట్ లోనే ఎస్సై మృతి
- కానిస్టేబుల్ ను అరెస్టు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ఢిల్లీ : తన పైఅధికారితో వాదన పెట్టుకున్న ఓ కానిస్టేబుల్ ఆవేశం పట్టలేక కాల్పు లు జరిపాడు. మిగతా..2లో

అయిదేళ్ల సీఎంనే అంటున్న బాబు!

- ఆనాడు కేంద్రంలో పవర్ లో ఉన్న బీజేపీ జమిలి ఎన్నికలు అంటూ రాగాలాపన చేసింది
- ప్రజలు అయిదేళ్ల పాటు పాలించమని మ్యాండేట్ ఇచ్చారని అందువల్ల తాము పూర్తి కాలం ఉంటాము
- కేంద్రంలో మోడీ ఏపీలో చంద్రబాబు ప్రభుత్వా లు ఏర్పడ్డాక మరోసారి జమిలి ఎన్నికల మీద చర్చ
- సంక్షేమం అభివృద్ధి అన్నది జనాలకు చూపించి ఓట్లకు మళ్ళీ వెళ్తేనే క్రెడిబిలిటీ ఉం టుందని టీడీపీ భావిస్తోంది

అమరావతి ఏపీ సీఎం తెలుగుదేశం చీఫ్ నారా చంద్రబాబు నాయుడు జమిలి ఎన్నికల పట్ల వ్యతిరేకంగా ఉన్నారా అంటే అవును అనే అంటున్నారు. నిజానికి చంద్రబాబు 2014 నుంచి 2019 మధ్యలో అధికారంలో ఉన్నపుడు కూడా ఆనాడు కేంద్రంలో పవర్ లో ఉన్న బీజేపీ జమిలి ఎన్నికలు అంటూ రాగాలాపన చేసింది. అయితే దానికి టీడీపీ మద్దతు ఇస్తుందా మిగతా 2లో..

> కానీ ఏపీలో టీడీపీ ఆలోచనలు దానికి మద్దతుగా సాగుతున్నాయా అంటే ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వారు చేస్తున్నారు. అయితే ఏపీలో అయిదేళ్ల పాటు కొనసాగడానికే టీడీపీ చూస్తోంది అని అంటున్నారు. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలి, అమరావతి రాజధాని ఒక రూపూ షేపూ రావాలి. అభివృద్ధి అన్నది జనాలకు చూపించాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలి.

ఏపీలో చంద్రబాబు ఆధ్వర్యంలో మాఫియా పాలన : సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి : ఏపీలో చంద్రబాబు పాలన మొదలైన నాటి నుంచి అరాచకం మొదలైందని, మాఫియా పాలన కొనసాగుతుందని వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి (ఆరోపించారు. ఎక్కడ చూసిన అత్యాచారాలు, మాన భంగాలు, వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వైసీపీ అధ్యక్షుడిగా నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణం సందర్భంగా మిగతా..2లో

సీఎం చంద్రబాబు టూర్ సక్సెస్.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన దిగ్విజయంగా ముగిసిందని, ఉత్త రాంధ్రలో ప్రాజెక్టు లను పూర్తి చేస్తామని సీఎం చెప్పారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర పర్యటనపై స్పందించిన ఆయన.. పలు కీలక కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. ప్రజా ముఖ్య మంత్రి చంద్రబాబు మిగతా..2లో

గాలిలో దీపంలా తెలంగాణ రైతుల పరిస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వా నికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ
- అకాల వర్షానికి చాలా చోట్ల వడ్లు తడిసిపోయా
- సిద్ధిపేట జిల్లాలోనే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే 800 మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారు
- రాష్ట్రంలో రైతుల పరిస్థితి గాలిలో పెట్టిన దీపంలా మారిందని ఆవేదన చెందారు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు చేశారు. ఆది వారం సిద్ధిపేటలో ఆయన మిగతా..2లో

రేవంత్ కూడా కేసీఆర్ బాటలోనే.. కుల గణన కుంపట్లు!

- తాజాగా తెలంగాణ కుల, ఆర్థిక, సామాజిక గణన అంశం చర్చనీయాంశంగా మారింది
- కులం, మతం, ఆస్తి, అప్పులకు సంబంధించి 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్ లో సమగ్ర సమాచా
- ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో అన్ని వివరాలు

హైదరాబాద్ : పరిపాలన నిర్ణయాలను రాజకీయాలు ప్రభావితం చేయడం అనే దశ ఎప్పుడో దాటిపోయి...రాజకీయమే పరిపాలనను నిర్ణయించే స్థాయికి చేరింది అనేది ప్రస్తుతం తప్పకుండా అంగీకరించాల్సిన బాధాకరమైన పరిస్థితి. అయితే, నాయకులు తమ రాజకీయ లెక్కల మాటున కొద్దోగొప్పో ప్రజా సంక్షేమ మిగతా 2లో..

సోమ, మంగళవారాల్లో పిఠాపురంలో పవన్ పర్యటన.. షెడ్యూల్ ఇదిగో!

- సొంత నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- అధికారులతో సమీక్ష, జనసేన నాయకులతో సమావేశం
- సోమవారం రాత్రి చేబ్రోలులోని తన నివాసంలో బస

'కేసీఆర్ ఎక్స్ పైరీ డేట్ దగ్గర పడింది' ఎంపీ అర్వింద్ సెన్సేషనల్ కామెంట్స్

హైదరాబాద్ : కేటీఆర్ పాదయాత్ర పేరుతో గ్రామాల్లోకి వస్తే ప్రజలు చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలికాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ ఎక్స్పైరీ డేట్ దగ్గర పడిందని దాంతో పార్టీలో సీనియర్ నేత అయిన హరీశ్ రావు పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారన్నారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ ఆయన కంటే ముందే తన పాదయాత్రను డిక్లేర్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదంతా కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ లో నాయకత్వం కోసం జరుగుతున్న ఫ్యామిలీ గొడవ అన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ వాళ్లిద్దరి మధ్యలో బతుకమ్మ రావాల్నా అనేది గొడవ నడుస్తున్నదన్నారు. ఆదివారం నిజామాబాద్ లో జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అర్వింద్.. మిగతా..2లో

అక్రమ వలసలను నిలువరిస్తాం.. బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

- సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమవలసదారుల సంఖ్య అధికమవుతుంది
- రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా
- ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకొని భూములను ఆక్రమించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం

న్యూఢిల్లీ : జార్ఖండ్‌లోకి అక్రమ వలసలను నిలువరిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మిగతా..2లో

బాబు కొత్త నినాదం... యూత్ టార్గెట్ గా !

- పారిశ్రామికంగా ఏపీ ముందుకు సాగాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం
- దేశంలో కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కాన్సెప్ట్ బాగా వినిపిస్తోంది
- ఏపీకి అద్భుతమైన విశాలమైన తీర ప్రాంతం ఉందని అలాగే సహజ వనరులు ఉన్నాయి
- టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్త పారిశ్రామిక పాలసీని కూడా రూపకల్పన చేస్తుంది

ఉత్తరాంధ్రా పర్య టనలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త నినాదాన్ని జనంలోకి పంపించారు. ఆయన అనకాపల్లి జిల్లాలో రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ దేశంలోనే భారీ పారిశ్రామికవేత్త ఇటీవల మిగతా 2లో..

ఈసారి హిందీ భాషపై స్పందించిన ఉదయనిధి స్టాలిన్

ఢిల్లీ : తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రాంతీయ భాషల రక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ భాషకు తమిళనాడు వ్యతిరేకం కాదని పేర్కొన్న ఆయన .. దాన్ని బలవంతంగా రుద్దడానికి మాత్రమే వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. మనోరమ డెయిలీ గ్రూప్ నిర్వహించిన ఆర్ట్ అండ్ లిటరేచర్ ఫెస్టివల్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. బలవంతంగా భాషను రుద్దడానికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చినవే ద్రవిడ ఉద్యమాలు అని చెప్పారు. దక్షిణాది తరహాలో ఉత్తరాది రాష్ట్రాల్లో సినీ పరిశ్రమలు లేకపోవడం పెద్ద మైనస్‌గా పేర్కొన్నారు. ఒక వేళ ఆయా రాష్ట్రాలు తమ సొంత భాషను రక్షించుకోలేకపోతే హిందీ ఆ స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉందని అన్నారు. జాతీయవాదం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడానికి ద్రవిడ నాయకులైన అన్నాదురై, కరుణానిధి వంటి వారు తమిళ సాహిత్యాన్ని విస్తృతం చేశారని అందుకే వారు ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. హిందీ మాట్లాడని రాష్ట్రాల్లో ఇప్పటికీ హిందీని బలవంతంగా రుద్దేందుకు జాతీయవాదులు ప్రయత్నిస్తున్నారంటూ పరోక్షంగా బీజేపీపై విమర్శలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ భాషలను, సంస్కృతిని రక్షించుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఉదయనిధి అన్నారు.

యూపీ సీఎం యోగిని చంపేస్తాం.. ముంబై పోలీసులకు బెదిరింపు కాల్

ఢిల్లీ : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ముంబై పోలీసులకు ఫోన్ చేశాడు. పది రోజుల్లోగా యోగి తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించాడు. లేదంటే బాబా సిద్దిఖీ లాగా యోగి ఆదిత్యనాథ్ కూడా చనిపోతాడని బెదిరించాడు. ఈమేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు శనివారం సాయంత్రం ఓ వ్యక్తి ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు ఫోన్ కాల్ ఎవరు చేశారు.. ఎక్కడి నుంచి చేశారనే వివరాలు ఆరా తీస్తున్నారు. బెదిరింపులకు పాల్పడ్డ ఆగంతకుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ (అజిత్ వర్గం) నేత బాబా సిద్దిఖీ గత నెలలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాంద్రాలో కుమారుడు, ఎమ్మెల్యే జీశాన్ సిద్దిఖీ ఆఫీసు ముందు బాబా సిద్దిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన సిద్దిఖీ.. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయారు. ఈ హత్యకు పదిహేను రోజుల ముందు సిద్దిఖీకి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. కాగా, సల్మాన్ ఖాన్ కు ఆత్మీయుడు కావడం వల్లే బాబా సిద్దిఖీని హత్య చేశామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. సల్మాన్ ఖాన్ ను కూడా తుదముట్టిస్తామని బెదిరించింది. బాబా సిద్దిఖీ కుమారుడు జీశాన్ సిద్దిఖీకి కూడా బెదిరింపులు వచ్చాయి. తాజాగా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ ఫోన్ కాల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

ఎస్సైని కాల్చి చంపిన కానిస్టేబుల్... మణిపూర్ లో ఘోరం

మొదటి పేజి తరువాయి

తన సర్వీస్ రైఫిల్ తో పాయింట్ బ్లాక్ రేంజ్ లో ఎస్సైపై కాల్చాడు. దీంతో కుర్చీలో కూర్చున్న ఎస్సై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. మణిపూర్ లోని జిరిబామ్ జిల్లాలో శనివారం చోటుచేసుకుందీ ఘోరం. కాల్పులు జరిపిన కానిస్టేబుల్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మణిపూర్ లో కొంతకాలంగా అల్లర్లు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో పలు గ్రామాల్లో పోలీస్ పోస్ట్ లు ఏర్పాటు చేసి హింస చెలరేగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. జిరిబామ్ జిల్లా మాంగ్ బంగ్ గ్రామంలోని పోలీస్ పోస్ట్ లో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్, ఎస్సై షా జహాన్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది కాస్తా ముదరడంతో కానిస్టేబుల్ బిక్రమ్ జిత్ సింగ్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. ఆ కోపంలోనే తన సర్వీస్ రైఫిల్ తీసుకుని ఎస్సై షా జహాన్ పై కాల్పులు జరిపాడు. దీంతో కుర్చీలో కూర్చుని ఉన్న షా జహాన్ కు బుల్లెట్ గాయమైంది. చాలా దగ్గరి నుంచి బుల్లెట్ తాకడంతో షా జహాన్ అదే కుర్చీలో తుదిశ్వాస వదిలాడు. పోలీస్ పోస్ట్ లోని మిగతా సిబ్బంది బిక్రమ్ జిత్ ను అదుపులోకి తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కాగా, కానిస్టేబుల్, ఎస్సైల మధ్య వాగ్వాదానికి కారణమేంటనే విషయం ఇంకా తెలియరాలేదని ఉన్నతాధికారులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

సోమ, మంగళవారాల్లో పిఠాపురంలో పవన్ పర్యటన.. షెడ్యూల్ ఇదిగో!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పాటు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సోమ, మంగళ వారాల్లో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 4వ తేదీ ఉదయం 11:30 గంటలకు రాజమండ్రి ఎయిర్ పోర్ట్ లో విమానం దిగనున్న పవన్ కల్యాణ్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గొల్లప్రోలు జిల్లా పరిషత్ స్కూలుకు చేరుకుంటారు. స్కూలులో సైన్స్ ల్యాబ్ ప్రారంభించి గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ, సూరంపేట హ్యాబిటేషన్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. నియోజకవర్గం అభివృద్ధిపై అధికారులతో సమీక్ష జరపనున్నారు. అనంతరం జనసేన నేతలతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు చేబ్రోలులోని తన నివాసంలో పవన్ విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం పిఠాపురంలో ఆర్ఆర్ బీహెచ్ఆర్ డిగ్రీ కాలేజీ, బాదం మాధవ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రారంభోత్సవం, టీటీడీ కల్యాణమండపం, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మరమ్మతు పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేస్తారు. సోమవారం రాత్రి చేబ్రోలులో బసచేస్తారు. మంగళవారం ఉదయం కొత్తపల్లి పీహెచ్ సీలోని ఔట్ పేషెంట్ విభాగానికి, యు.కొత్తపల్లి మండలంలోని పలు పాఠశాలలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపనలు చేస్తారు. మధ్యాహ్నం 1 గంటకు తిరిగి చేబ్రోలుకు చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు 3 గంటలకు రోడ్డు మార్గంలో రాజమండ్రి ఎయిర్ పోర్టుకు, అక్కడి నుంచి విమానంలో విజయవాడకు వెళ్తారు.

'కేసీఆర్ ఎక్స్ పైరీ డేట్ దగ్గర పడింది' ఎంపీ అర్వింద్ సెన్సేషనల్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి



కేటీఆర్ ను పాదయాత్ర చేస్తే ఎవరొద్దన్నారని ప్రశ్నించారు. పదేళ్లపాటు విచ్చలవిడిగా పాలన సాగించి ఇప్పుడు పాదయాత్ర చేసి ఏం చేస్తారని నిలదీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని కట్టారు?, ఎంత మంది దళితులకు, గిరిజనులకు మూడెకరాల భూమి ఇచ్చారో చూపిస్తారా? అని ప్రశ్నించారు. కంపెనీల వద్ద కమీషన్లు దండుకున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ప్రాజెక్టులు లేకున్నా పైపుల కోసం పేమెంట్లు చేశారని ధ్వజమెత్తారు. దీనికంటే విచ్చలవిడి తనం మరొకటి ఉంటుందా కేటీఆర్ అన్నారు. ప్రజల అభీష్టం మేరకే పాదయాత్ర అంటున్న కేటీఆర్ ను ఏ ప్రజలు పాదయాత్ర చేయమన్నారన్నారని నిలదీశారు. పదేళ్లు అధికారంలో ఉండి కళ్లు నెత్తికెక్కి, కాళ్లు గాల్లో వేలాడుతున్నాయని ఇకనైనా తీరు మార్చుకుని భూమిమీదకు రావాలని ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్తే కేటీఆర్ దాన్ని పాదయాత్ర అని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సెటైర్ వేశారు. బీఆర్ఎస్ చేసిన అఘాయిత్యాలు ప్రజలు మరువరని మేము మరవనివ్వమన్నారు.

కాంగ్రెస్ చేతికి ఖాళీ చిప్ప ఇచ్చిందిమీ అయ్య కాదా?:

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖాళీ చిప్పను చేతికిచ్చింది మీ అయ్య కేసీఆర్ కాదా కేసీఆర్ అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని తెలిసి కూడా కాంగ్రెస్ దొంగ వాగ్దానాలు చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వాగ్దానాలపై మల్లికార్జున ఖర్గేనే వ్యాఖ్యలు చేస్తున్నారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తప్పు మీద తప్పు చేసి నాశనం అయ్యారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారి బాటలోనే నడుస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ జిల్లాకు వెళ్తే ఆ జిల్లా దేవుల్లపై ఒట్టు వేసిన రేవంత్ రెడ్డి రైతులను నట్టేట ముంచేశారని ధ్వజమెత్తారు. యాదగిరి గుట్ట నుంచి సిద్ధులగుట్ట వరకు ఏ గుట్టను వదలకుండా ఈ ప్రపంచంలో తానే పెద్ద హిందువును అన్నంతగా ఒట్లు వేసి వాటిని గట్టుపై పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హామీల గురించి మాకంటే ప్రజలకే బాగా తెలుసన్నారు. భవిష్యత్ లో సర్పంచ్ ఎన్నికలతో పాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అథః పాతాళంలోకి తొక్కుతారన్నారు. కులగణన వేగంగా పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకత పెరిగిందని ఎన్నికలు డీలే చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంఐఎం ఓ క్యాన్సర్:

ఎంఐఎం పార్టీ మన దేశానికి పట్టిన క్యాన్సర్ అని క్యాన్సర్ వ్యాధికి ముఖం అనేది ఉంటే అది అసదుద్దీన్ ఓవైసీ? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ యాక్ట్ అంతా దుర్మార్గమైన చట్టం ఉండదని అందువల్లే కేంద్రం సవరణలు తీసుకు వస్తున్నదన్నారు. ఈ దుర్మార్గమైన చట్టాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనన్నారు. ఓవైసీ బెదిరింపులు కేసీఆర్ ను మాత్రమే కాదు కాంగ్రెస్ ను కూడా బెదిరించినట్లేనని వీళ్లకు పౌరుషం లేదా అని ప్రశ్నించారు.మూసీ విషయంలో అసదుద్దీన్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ భుజంపై తుపాకిని పెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గురిపెట్టారని విమర్శించారు.

అయిదేళ్ల సీఎంనే అంటున్న బాబు!

మొదటి పేజి తరువాయి

అన్న చర్చ కూడా అప్పట్లో వచ్చింది. ఆనాడు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఒక సందర్భంలో మీడియాతో మాట్లాడుతూ తమకు ప్రజలు అయిదేళ్ల పాటు పాలించమని మ్యాండేట్ ఇచ్చారని అందువల్ల తాము పూర్తి కాలం ఉంటామని అందులో ఒక్క రోజు కూడా వదులుకోమని స్పష్టం చేశారు. దాన్ని చూసిన వారు జమిలి ఎన్నికల మీద టీడీపీ స్టాండ్ అదే అనుకున్నారు. ఇక ఇపుడు చూస్తే 2024 ఎన్నికలు అయ్యాక ఫలితాలు వచ్చి కేంద్రంలో మోడీ ఏపీలో చంద్రబాబు ప్రభుత్వాలు ఏర్పడ్డాక మరోసారి జమిలి ఎన్నికల మీద చర్చ అయితే సాగుతూ వస్తోంది. లేటెస్ట్ గా మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల వేళ స్పష్టంగా చెప్పారు. అంటే కేంద్రం ఆలోచనలు అయితే అలాగే ఉన్నాయని అంటున్నారు. కానీ ఏపీలో టీడీపీ ఆలోచనలు దానికి మద్దతుగా సాగుతున్నాయా అంటే ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వారు చేస్తున్నారు. అయితే ఏపీలో అయిదేళ్ల పాటు కొనసాగడానికే టీడీపీ చూస్తోంది అని అంటున్నారు. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలి, అమరావతి రాజధాని ఒక రూపూ షేపూ రావాలి. అభివృద్ధి అన్నది జనాలకు చూపించాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలి. సంక్షేమం అభివృద్ధి అన్నది జనాలకు చూపించి ఓట్లకు మళ్ళీ వెళ్తేనే క్రెడిబిలిటీ ఉంటుందని టీడీపీ భావిస్తోంది. తమకు అయిదేళ్ళు ప్రజలు ఇచ్చారని, ఇవన్నీ చేసేందుకు ఆ సమయం సరిగ్గా వాడుకుంటామని అంటోంది. ఈ మధ్యలో ఎన్నికలు అంటే కనుక ఏ విధంగానూ ఏ కార్యక్రమం పూర్తి కాకుండా జనం వద్దకు వెళ్ళడం జరుగుతుందని అది ఇబ్బందికరం కావడమే కాకుండా మొత్తం జమిలి వ్యూహమే బూమరాంగ్ అవుతుందని కూడా ఆలోచిస్తోంది అని ప్రచారం అయితే సాగుతోంది. మరో వైపు చూస్తే జమిలి అంటే జాతీయ అంశాలే ప్రధాన పాత్ర పోషిస్తాయి. మూడు సార్లు అధికారంలో ఉన్న బీజేపీ మీద ఏమైనా వ్యతిరేకత ఉంటే అది ఏపీలో తమ సానుకూలతను దెబ్బ తీస్తుందని ఆలోచన కూడా టీడీపీకి ఉందని కూడా ప్రచారంలో ఉందిట. ఇవన్నీ పక్కన పెడితే విశాఖ పర్యటనలో భాగంగా రుషికొండను సందర్శించిన బాబు మీడియాతో మాట్లాడుతూ ఒక ప్రశ్నకు జవాబు ఇస్తూ తాను పద్నాలుగేళ్ల పాటు మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేశాను అని చెప్పారు. ఇపుడు నాలుగవ సారి సీఎం గా ఉన్నాను అని 2029కి తాను సీఎం గా 19 ఏళ్ళు కంప్లీట్ చేస్తాను అని చెప్పారు. దానిని బట్టి చూస్తే కనుక చంద్రబాబు తన టెన్యూర్ ని ఏ మాత్రం తగ్గించుకోరు అనే అంటున్నారు. పైగా తెలుగు రాష్ట్రాలలో అత్యధిక కాలం సీఎం గా పాలించిన రికార్డు అయితే ఈ రోజుకీ బాబుదే. అది కాస్తా 2029 నాటికి 19 ఏళ్ళు అవుతుంది. సమీప భవిష్యత్తులో ఆ రికార్డుని ఎవరూ బ్రేక్ చేయకుండా ఉండాలంటే అంతటి సుదీర్ఘ కాలం పాలించాల్సిందే అన్నది కూడా ఉంటుంది కదా. మొత్తం మీద చూస్తే చంద్రబాబు క్యాజువల్ గా అన్నారా లేక మనసులో నుంచి వచ్చినా అన్నది పక్కన పెడితే 2029లోనే ఎన్నికలు అని టీడీపీ నేతలు మాత్రం గట్టిగా ఫిక్స్ అవుతున్నారు. పైగా జమిలి ఎన్నికలు అని కేంద్రం అనుకున్నా అది ఆచరణ సాధ్యం కాదని కూడా చాలా మంది భావనగా ఉందిట. సో అదన్న మాట మ్యాటర్.

రేవంత్ కూడా కేసీఆర్ బాటలోనే.. కుల గణన కుంపట్లు!

మొదటి పేజి తరువాయి

నిర్ణయాలు తీసుకుంటారనేది కూడా కాదనలేని వాస్తవం. ఇలాంటి పరిస్థితుల మధ్య తాజాగా తెలంగాణ కుల, ఆర్థిక, సామాజిక గణన అంశం చర్చనీయాంశంగా మారింది. మొత్తం 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్ లో సమగ్ర సమాచారాన్ని నమోదు చేసేందుకు నవంబర్ 6 నుంచి 20 రోజులపాటు అధికారులు సర్వే చేపట్టనున్నారు. అయితే, దీనిపై ఇప్పుడు దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం లెక్క తేల్చేందుకు తద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కులం, మతం, ఆస్తి, అప్పులకు సంబంధించి 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్ లో సమగ్ర సమాచారాన్ని స్వీకరించనున్నారు. అదే సమయంలో, తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నవంబర్ 6 నుంచి 20 రోజులపాటు అధికారులు సర్వే చేపట్టనున్నారు. తెలంగాణలో జరిగే ఈ సర్వే నేపథ్యంలో ఇప్పుడు పలువురు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను గుర్తుకు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో అన్ని వివరాలు సేకరించారు. ఈ సర్వే ఆధారంగానే ప్రజలకు ప్రయోజనాలు దక్కుతాయని ప్రకటించారు. దీంతో ఏకంగా పొరుగు రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధి సహా వివిధ కారణాల వల్ల నివసిస్తున్న ప్రజలు కూడా వచ్చి తమ వివరాలు నమోదు చేసుకున్నారు. అయితే, చిత్రంగా ఆ సర్వే వివరాలను పదవి దిగిపోయే వరకు కూడా.. కేసీఆర్ బయటపెట్టలేదు. సరికదా... వాటితో చేసిన ప్రజాపయోగ నిర్ణయాలు ఏంటో... ఎవరికీ అంతు చిక్కలేదు. ఇదే సమయంలో... కేసీఆర్ తన సొంత ఆలోచనల కోసం... ఈ వివరాలను వాడుకున్నారనే అపవాదును కూడా మూటగట్టుకున్నారు. ఇక తాజాగా తెలంగాణలో చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం లెక్క తేల్చేందుకు చేపడుతున్న సర్వే విషయంలోనూ... ప్రభుత్వం ఏం చేయనుందనే ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ విషయంలో.. రాజకీయ వేడి రాజుకుంది. సర్వేపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఎందుకు? అనే ప్రశ్నలు ఆయా పార్టీలు సంధిస్తున్నాయి .ఇదిలాఉంచితే, ఈ సర్వే విజయవంతం అయిన తర్వాత...ఈ ఫలితాలను ప్రజలకు అందించకుండా, విధానపరమైన నిర్ణయాలు తీసుకోకుండా ఉంటే... కేసీఆర్‌తో రేవంత్ ను పోల్చడం ఖాయమని అంటున్నారు.

అక్రమ వలసలను నిలువరిస్తాం.. బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మొదటి పేజి తరువాయి

అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో బీజేపీ మ్యానిఫెస్టో విడుదల చేశారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమవలసదారుల సంఖ్య అధికమవుతుందన్నారు. సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే చట్టం తెస్తుందని తెలిపారు. అక్రమార్కులు ఇక్కడికి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకొని భూములను ఆక్రమించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి, ఉపాధికి, ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. జార?ండ్ లో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతామని.. అయితే గిరిజనులను దానికి దూరంగా ఉంచుతామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఇస్తామని ప్రకటించారు.

హేమంత్ సోరెన్ పై ఆగ్రహం :- దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బీజేపీ సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అమిత్ షా అన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు. పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న జార?ండ్ ముక్తి మోర్చా చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పించే విషయంలో సోరెన్ విఫలమయ్యారని ఫైర్ అయ్యారు. వారందరికీ తగిన బుద్ధి చెప్పడానికి బీజేపీని గెలిపించాలని కోరారు. ఇకపోతే, జార?ండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

గాలిలో దీపంలా తెలంగాణ రైతుల పరిస్థితి

మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వా నికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని అన్నారు. రైతులను ఎంత ఇబ్బంది పెట్టాలో అంత ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రెండు పంటలు పండాయని.. కానీ ఒక్క పంటకు కూడా ఇప్పటివరకు రైతు బంధు మాత్రం ఇవ్వలేదని అన్నారు. అకాల వర్షానికి చాలా చోట్ల వడ్లు తడిసిపోయాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొబ్బరి కాయలు కొట్టి హడా విడిగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ, వడ్లు మాత్రం కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి గాలిలో పెట్టిన దీపంలా మారిందని ఆవేదన చెందారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతుల కు ఇంకా డబ్బులు చెల్లించలేదని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లాలోనే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే 800 మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారని విమర్శించారు. పదవిని ఎంజాయ్ చేస్తూ హైదరాబాద్‌లో కూర్చోవడం కాదు.. క్షేత్రస్థాయిలో పరిస్థితి తెలుసుకోండి అని అన్నారు.

ఏపీలో చంద్రబాబు ఆధ్వర్యంలో మాఫియా పాలన : సజ్జల రామకృష్ణారెడ్డి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కూటమి పాలనలో 5 నెలలకే 150 వరకే ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. రోజుకో అభూత కల్పనతో వైఎస్ జగన్ పై అభాండాలు వేస్తు దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. అడ్డంగా దోచుకుని జేబులు నింపుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో పేద ప్రజల పక్షాన వైఎస్ జగన్ నిలబడ్డారని, ఆ యజ్ఞంలో ఎక్కువగా ఇబ్బంది పడింది కార్యకర్తలేనని అంగీకరించారు. సంక్షేమం అంటే నాలుగు రూపాయలు ఇవ్వడం కాదని గ్రహించి ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. వైసీపీ పాలన ఆదర్శవంతమైన పాలన అని కొనియాడారు. రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మాట్లాడుతూ 2027లో మళ్లీ ఎన్నికలు రాబోతున్నాయని, ప్రతి కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు. ఎన్నికల శంఖారావాన్ని ఇప్పుడే పూరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో కొన్ని వర్గాలు అసంతృప్తికి లోనయ్యారని అటువంటి వారిని పరిగణనలోకి తీసుకొని ప్రేమ, ఆప్యాయతను తిరిగి పొందడానికి , ఎన్నికల్లో విజయం సాధించడానికి కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు రోజా, అంబటి రాంబాబు, పేర్నినాని తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు టూర్ సక్సెస్.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

శ్రీకాకుళం పర్యటన నిరాడంబరంగా, ఎక్కడా ఆంక్షలు లేకుండా జరిగిందని, గతంలో జగన్ పర్యటిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తు చేశారు. ప్రజలు మార్పు కోరుకొనే టీడీఏ కి అఖండ విజయాన్ని చేకూర్చారని తెలిపారు. ఒక ముఖ్యమంత్రి జిల్లాస్థాయిలో సమీక్షలు నిర్వహించటం గత చరిత్రలో ఎప్పుడు, ఎక్కడా లేదని, జిల్లాలోని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని, దీనిపై సీఎం చంద్రబాబు చాలా సానుకూలంగా స్పందించారని చెప్పారు. అలాగే గత ఐదేళ్లలో ఈ జిల్లాలో నీటి పారుదల వ్యవస్థను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. జిల్లాలోని వంశధార పేజ్-2 ను పూర్తి చేసి 90 టీఎంఏ నీటిని అందుబాటులోకి తేవటానికి చర్యలు చేపడతామని అన్నారు. ఇక నదులు అనుసంధాన ప్రాజెక్ట్‌లో భాగంగా అసంపూర్తిగా ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారని, ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ కొత్త డిపిఆర్ తీసుకుని వాటి పనులు చేపట్టడానికి సీఎం అంగీకరించారన్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వలసలు నివారణకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం మూలపేట పోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి, దీనికి అనుసంధానంగా పారిశ్రామికాభివృద్ధి సైతం చేపట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అంతేగాక మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన అరసవెల్లి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, గ్లోబల్ స్టాండర్డ్స్ స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఈ ఆలయాభివృద్ధిని కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్ లో భాగంగా చేపడతామని ప్రకటించారు. ఇక జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతేగాక జిల్లాలో విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్స్ ఉన్నాయని, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను జిల్లాకు ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

బాబు కొత్త నినాదం... యూత్ టార్గెట్ గా !

మొదటి పేజి తరువాయి

కన్ను మూసిన రతన్ టాటా తనకు స్ఫూర్తి అని అన్నారు. / ఆయన స్ఫూర్తిని తీసుకుంటూ ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని చెప్పారు. ఈ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పారిశ్రామికవేత్తగా మారాలనుకునే వారికి ఆకాశమే హద్దు అని ఆయన అన్నారు. వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వస్తే వారికి తగిన ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు.పారిశ్రామికంగా ఏపీ ముందుకు సాగాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని బాబు అంటున్నారు. స్థానిక పరిస్థితులను ఆకలింపు చేసుకుని దానికి అనుగుణంగా పారిశ్రామిక వేత్తలు ప్రతీ ఇంటి నుంచి వస్తే ఏపీ దేశంలోనే అగ్ర స్థానంలో ఉంటుందని బాబు చెప్పుకొచ్చారు. దానికి అనుగుణంగా టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్త పారిశ్రామిక పాలసీని కూడా రూపకల్పన చేస్తుందని ఆయన చెప్పారు. ఒక వైపు అయిదేళ్లలో ఇరవై లక్షల కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్న కూటమి ప్రభుత్వం ఇపుడు ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త అన్న కొత్త కాన్సెప్ట్ ని ఎంచుకుంది. దీని ద్వారా ఏపీలో సమూలంగా నిరుద్యోగ సమస్యను అధిగమించవచ్చు అని భావిస్తోంది. స్థానికంగా యువత పారిశ్రామికవేత్తలుగా మారితే వారికి ఉపాధితో పాటు మరో పది మందికి ఉపాధి దక్కుతుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు ఈ విధంగా విశేష ప్రోత్సాహం ఇవ్వాలని ప్రభుత్వం చూస్తోంది. దేశంలో కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కాన్సెప్ట్ బాగా వినిపిస్తోంది. అంతే కాదు అవే బాగా సక్సెస్ అవుతున్నాయి. ఎక్కువ పెట్టుబడి అవసరం లేకుండా స్థానిక అవసరాలకు తగినట్లుగా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుంటే పారిశ్రామిక కళ కదుతుందని అంతే కాదు ఉపాధికి భారీగా అవకాశాలు ఉంటాయని అంటున్నారు. అయితే ఈసారి ఏపీలో పారిశ్రామిక విధానమే తమ అజెండా అంటున్నారు. ఏపీకి అద్భుతమైన విశాలమైన తీర ప్రాంతం ఉందని అలాగే సహజ వనరులు ఉన్నాయని మానవ వనరులకు తెలివికి కొరత లేదని ప్రభుత్వం కూడా దానికి తగిన విధంగా చేయూతను ఇస్తుందని దానిని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత యువతరం పైన ఉందని అంటున్నారు. నిజంగా ఉద్యోగం కోసం వెతకడం కంటే తామే సొంతంగా పరిశ్రమలను ప్రారంభించడం అన్నది యువతకు మంచిదే అని అంటున్నారు. అయితే దానికి అవసరమైన పెట్టుబడులు అనుమతులు అన్నీ ప్రభుత్వం చూసుకుంటే మాత్రం యువత పెద్ద ఎత్తున పారిశ్రామిక రంగం వైపు మొగ్గు చూసేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తారు అని అంటున్నారున్నా. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తే ఏపీ పారిశ్రామిక ఆర్థిక వృద్ధి రేటు కూడా పెరుగుతుందని అంటున్నారు ఇక చూస్తే కనుక భారీ పరిశ్రమల కంటే కూడా చిన్న తరహా పరిశ్రమల వల్లనే ఆదాయాలు ఎక్కువగా వస్తాయని కూడా అంటున్నారు. ప్రభుత్వానికి కూడా ఇదే మంచిది అని చెబుతున్నారు. మరి చంద్రబాబు ఈ నినాదం రానున్న రోజులలో ఏపీలో ఏ మార్పునకు దారి తీస్తుందో చూడాల్సి ఉంది.

ఫేక్ డ్యాక్ మెంట్లు తయారు చేస్తున్న మీ సేవ సెంటర్లపై ప్రభుత్వం చట్టంపరమైన చర్యలు తీసుకోవాలే





మీ ఆధార్ సంఖ్య / Your Aadhaar No. :
5049 5696 1934
ఆధార్ – సామాన్యుని హక్కు
భారత ప్రభుత్వం
Government of India
కుమ్మరి పుష్ప
KUMMARI PUSHPA
తండ్రి : కుమ్మరి మల్లయ్య
Father : Kummari Mallaiah
పుట్టిన తేదీ / DOB : 12/04/1995
స్త్రీ / Female
5049 5696 1934
ఆధార్ – సామాన్యుని హక్కు

ఏటూరునాగారం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏటూరునాగారం మండలం లో ఫేక్ డ్యాక్ మెంట్లు తయారు చేస్తున్నా మీ సేవ సెంటర్లపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని మీ సేవ సెంటర్లు ముయించాలని అన్నారు. అదేవిదంగా మీ సేవ సెంట్రలల్లో జగజాంపుల పూలమ్మ అలియాస్ పూజ అలియాస్ పుష్ప ను మీ సేవ సెంటర్లో కుమ్మరి పుష్ప గా 1980 దశకం లో చనిపోయిన కుమ్మరి మల్లయ్య కు జన్మించినట్టుగా ఫేక్ డ్యాక్ మెంట్ తయారు చేసి కుమ్మరి సమ్మక్క తండ్రి మల్లయ్య భూమి ని ఆక్రమించుకోవడం కోసమే ఫేక్ డ్యాక్ మెంట్ జగజాంపుల పూజ అలియాస్ పుల అలియాస్ పుష్పను కుమ్మరి పుష్ప గా ఫేక్ డ్యాక్ మెంట్ సృష్టించరని అన్నారు అదేవిదంగా ఫేక్ డ్యాక్ మెంట్లు తయారు చేస్తున్న మీ సేవ సెంటర్లపైకూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిదంగా కుమ్మరి సమ్మక్క భూమి ని ఆమె కుటుంబ సభ్యులకు చెందకుండా ఫేక్ డ్యాక్ మెంట్లు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఫేక్ సృటించిన జగజాంపుల పూజ అలియాస్ పుల పైన చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

ఘనంగా నిర్వహించిన నండూరి వారి వివహొత్సవం ముఖ్యఅతిథి : దరువు అంజన్న



కుతుబుల్లాపూర్ **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లోని సాయిబాబా టెంపుల్ లో నండూరి వారి వివావోత్సవం ఘనంగా నిర్వహించబడింది, నండూరి ప్రసన్నారెడ్డి చెల్లెలు ప్రత్యూష మరియు సుకుమార్ యొక్క వివాహం జరుపబడినది , ఈ వివావోస్తవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరువు అంజన్న హాజరైనారు, మరియు కుత్బుల్లాపూర్ ప్రజా జ్యోతి ఇంచార్జ్ వాసాల బాలరాజ్ పటేల్ జ్యోతి ఇంచార్జ్ జోగు వెంకట్, జనం న్యూస్ సాయిరాజ్, భువనేశ్వరుడు మరియు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

రొయ్యల కంపెనీలో అస్వస్థకు గురైన బాధితురాలను ఎన్నారై కి తరలింపు

రేపల్లె **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** నిజాంపట్నం పంచాయతీలోని గోకర్ణ మఠం లోనీ రాయల్ మెరైన్ రొయ్యల కంపెనీలో అస్తవ్యస్తకు గురైన మహిళలు ఇంటికి వెళ్ళగా ఇంటి వద్ద తిరిగి అస్తవ్యస్తతకు గురై మరల నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొనగా మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ సోదరుడు హరినాథ్ బాబు హాస్పిటల్లో సందర్శించి వారిని మెరుగైన వైద్యం కోసం మంగళగిరి ఎన్నారై హాస్పటల్ కు దగ్గరుండి తరలించారు. తాసిల్దారు షాకీర్ పాషా సామాజిక ఆరోగ్య కేంద్రం నందే ఉండి అస్తవ్యస్తకు గురై ఇబ్బంది పడుతున్న మహిళలను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎన్నారై హాస్పటల్ కు తరలించిన వారిలో గీతా విష్ణు నారాయణమ్మ (54) భర్త శ్రీనివాసరావు కొత్తూరు గ్రామం కొత్తపాలెం పంచాయతీ కొక్కిలిగడ్డ నాగలక్ష్మి 30 భర్త లక్ష్మణ గోకర్ణ మఠం నిజాంపట్నం పంచాయతీ కొక్కిలి గడ్డ రాదా (32) భర్త గణపతి మహేష్ పల్లిపాలెం గ్రామం అడవుల దేవి పంచాయతీ వారు ఉన్నారు%ొ%బాధితులను మోపిదేవి వెంకట హరినాథ్ బాబు మెరుగైన చికిత్స చేసేందుకు ఎన్నారై హాస్పటల్ కి వెళ్లి డాక్టర్లతో చర్చికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమకు తెలియజేయాలని డాక్టర్లకు హరినాథ్ బాబు సూచించారు దీంతో బాధితులు హరినాథ్ కు ధన్యవాదాలు తెలియజేశారు

హెల్త్ ఫర్ ఆల్ కేవలం ఒక నినాదం మాత్రమే కాదు. నిజమవ్వాలి

ది.03-11-2024
వేదిక : శ్రీ గుత్తికొండ ల
నెలకు
రూ.
ఇండియ
మెడికల్ & కల్చరల్ అసో

రేపల్లె **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** హెల్త్ ఫర్ ఆల్ అనేది కేవలం ఒక నినాదం గానే మిగిలిపోకుండా వాస్తవ రూపంలో దారిద్రియ రేఖకు దిగువనున్న నిరుపేదలకు, పేదలకు, లోయర్ మిడిల్ క్లాస్, మిడిల్ క్లాస్ కుటుంబాలకు ఉపయోగపడేలా వారిని ఆరోగ్యవంతులుగా చేయగలిగినప్పుడు, అంతేకాకుండా వారికి, వారి కుటుంబాలకు ఆరోగ్య విషయంలో నిరంతరం సహాయపడే విధంగా మనము కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేసినప్పుడే హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదానికి వాస్తవికత చేకూరుతుందని అందుకోసం తమ జిబిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆంధ్ర రాష్టం లో మెడికల్ అసిస్టెన్స్ క్యాంపులను అనేక ప్రాంతాల వారిగా నిర్వహించి అక్కడి ప్రజలకు ప్రధానంగా మందులపైన పెట్టేటువంటి ఖర్చును తగ్గించేందుకు మరియు వారు నిరంతరం క్రమం తప్పకుండా అవసరమైన మందులను వేసుకునేలా ప్రోత్సహించడం కోసం ఈ క్యాంపులను నిర్వహిస్తున్నామని జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ తెలియజేశారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె ల సంయుక్త నిర్వహణలో శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణమండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆరోగ్య కార్యక్రమం ను ప్రారంభిస్తూ డాక్టర్ శివన్నారాయణ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని ఈ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య శిబిరం కన్వీనర్ కోమలి మాట్లాడుతూ ఎంతో ఖరీదైన మందులను నాణ్యత గల మందులను సరాసరి మెడికల్ కంపెనీలతో సంప్రదించి మందులను సేకరించి కొంత మేరకు తమ ఫౌండేషన్ భరించి ప్రజలలో నిబద్ధత కోసం తక్కువ మొత్తాన్ని వారి వద్ద నుంచి తీసుకోవడం జరుగుతుందని, ఈ క్యాంపు ద్వారా తప్పనిసరిగా పేద బలహీన వర్గాలకు ఆరోగ్య విషయంలో వారికి ఆర్థిక భారం తగ్గించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 50 మంది అవసరమైన వ్యక్తులకు వారి మెడికల్ రిపోర్ట్స్ ను పరిశీలించి తక్కువ ఖరీదులో మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ తో బాటు డాక్టర్ జి మహేష్ కుమార్ ఎండి జనరల్, డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి, డాక్టర్ దావులూరి ప్రభాకర్ రావు మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నుండి పరుచూరి శ్రీనివాసరావు, జి బాపారావు, నంబూరు సత్యప్రసాద్ లు పాల్గొన్నారు. అలానే ఈ క్యాంప్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ కార్యదర్శి మరియుప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య నిర్వహించారు. ఈ క్యాంపులో సంజీవిని హాస్పెటల్ స్టాఫ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ధూళి పాళ్ళ వాసు, మోపిదేవి వెంకటేశ్వరరావు, అడుసు మల్లి ప్రభాకర్ రావు మరియు సయ్యద్ కరీముల్లాలు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరం ఓవరాల్ కన్వీనర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ మరల ఈ ఆరోగ్య శిబిరం జనవరి 5వ తేదీన నిర్వహించబడుతుందని అలానే ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వచ్చే క్యాంపు కొరకు ఈ సందేశం మరింత మంది పేదలకు అవసరత ఉన్నవారికి చేరే విధంగా చూస్తామని తెలిపారు. క్యాంపులో చివరిగా క్యాంపు నిర్వహకులు జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ కు రేపల్లె పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ దావులూరి ప్రభాకర్ రావు మొమెంటో అందజేశారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

రేపల్లె **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని విరాట్ లంక గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే పోలీసుల కథనం ప్రకారం తోట రాజేష్ భార్య తోట శివ నాగులు వివాహమైన నాటి నుండి ఇటీవల కాలంలో భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు రేగడంతో విసిగిపోయిన తోట శివ నాగులు 30 సంవత్సరములు శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది వీరి దంపతులకు ఇరువురు సంతానం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె వైద్యశాలలోని మాతృకి తరలించారు పంచనామా అనంతరం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందని పోలీసులు తెలియజేశారు శివనాగులు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి శివనాగుల పిల్లలు రోదిస్తున్న తీరు సూప లకు కంటతడి పెట్టిస్తున్నాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు

ఎటపాక మండలం గోమ్ము కొత్తగూడెం పంచాయతీలో మండల పరిషత్ నిధుల నుంచి నూతనంగా బోర్లు ఏర్పాటు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పాయం దేవి ఎంపిటిసి మరియు మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు

ఎటపాక **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** తెలుగుదేశం పార్టీ. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి చోట గ్రామాల అభివృద్ధి కొరకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి వైపు గ్రామాలు పరుగులు పెడుతున్నాయి అని రానున్న కాలంలో రాష్ట్రంలో ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధిలో అగ్ర గ్రామీణ ఉంటాయని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష దేవి భాస్కర్ గ్రామాల అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసేది లేదని ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తా వెంకన్న. పండ రమాదేవి. మాజీ ఎంపీటీసీ. అనురాధ మాజీ ఎంపీటీసీ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

మహానంది అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ

హసన్ పర్తి మండలం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం పబ్లిక్ గార్డెన్ హనుమకొండ నందు అంజలి మీడియా ఫౌండేషన్ మరియు అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహనీయులకు కాకతీయ మహానంది 2024అవార్డుల ప్రధానోత్సవం చైర్మన్ కామిశెట్టి రాజు ఆధ్వర్యంలో కాకతీయ మహానంది2024 అవార్డును సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి హనుమకొండ జిల్లా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ప్రముఖ స్వామీజీ లక్ష్మీనారాయణ గురూ భవాని, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ శ్రీమతి అనితా రెడ్డి, హాజరైనారు. ఆకుతోట శాంతారామ్ కర్ణ గత 30 సంవత్సరాలుగా సుజాత విద్యా నికేతన్ పాఠశాల విద్యారంగం మరియు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలు మట్టి వినాయక విగ్రహాల తయారీ ఉచిత పంపిణీ, గ్రీన్ దీవాలి, గ్రీన్ హోలీ, వాటర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం, గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ప్రోగ్రాం, హరితహారం కార్యక్రమం ద్వారా సుమారు 30 వేల మొక్కలు నాటడం పంపిణీ చేయడం. ఈ కార్యక్రమాలకు గాను గుర్తింపుగా జాతీయస్థాయిలో ఆరుసార్లు పర్యావరణ మిత్ర అవార్డును అందుకోవడం జరిగినది. అంతేకాకుండా ఇద్దరూ రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ, ఇద్దరు గవర్నర్లు శ్రీమతి తమ్మిలి సై సౌందర్యం రాజన్, బండారు దత్తాత్రేయ,ఒక ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ఒక ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, ఐదుగురు కేంద్ర మంత్రులచే మరియు ఇతర ప్రముఖులచే అవార్డులు మరియు ప్రశంసలు అందుకున్న భారత దేశంలోనే ఏకైక పాఠశాల సుజాత విద్యా నికేతన్ హై స్కూల్ హసన్ పర్తి సుమారు 50 సార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో పాటు 60 వేల బహుమతులు పాఠశాలకు రావడంలో కృషి చేసినందుకు గాను గుర్తింపుగా ఈ కాకతీయ మహానంది" అవార్డును ప్రధానం చేస్తున్నట్లుగా అంజలి మీడియా ఫౌండేషన్ మరియు అందరి టీవీ వారు ప్రకటించినారు. అవార్డు పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణకి రావడం గర్వకారణమని పాఠశాల విద్యార్థులు ,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించడం జరిగినది.

ఈ నెల 6 వరకు ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదుకు గడువు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు కోసం ఇంకా మూడు రోజులే సమయముంది. అర్హులైన పట్టభద్రులంతా నవంబరు 6 వరకు మాత్రమే తమ ఓటుహక్కును నమోదు చేసుకునే వీలుంటుంది. ఫారం–18ను పూర్తి చేయటంతో పాటు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీపై గజిటెడ్ అధికారితో సంతకం చేయించి జత పరచాలి. అలాగే, ఆధార్, ఓటరు కార్డు జిరాక్స్ కాపీలను కూడా జతపరచాలి. నందిగామ పట్టణం,జుజ్జూరు, పంచాయితీ కార్యాలయం, కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం, చందర్లపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి సిబ్బంది ఆన్లైన్లో ఓటు నమోదుకు దరఖాస్తు చేస్తారు. పట్టభద్రులు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవచ్చు.

ప్రేమ స్వరూపులారా సర్వత్ర నిండినది దైవమే అని తెలిపినది శ్రీ భగవాన్ సత్యసాయి బాబా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** నందిగామ పట్టణం, రైతుపేట శ్రీ భగవాన్ సత్యసాయి నగర్,శ్రీ భగవాన్ సత్యసాయి మందిరం నందు జిల్లా అందత్వ నివారణే లక్ష్యముగా శంకర్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా కమిటీ సభ్యులు భక్తులు మరియు కూటమినేతలతో కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య. అనంతరం మాట్లాడుతూ మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడి అనాదిగా మనకు తెలిసిన విషయమే పేద సామాన్య ప్రజానీకానికి అత్యంత చేరువుగా ఉంటూ దేశవ్యాప్తంగా దేశం నలుమూలల ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇలాంటి మరెన్నో ఉచిత వైద్య శిబిరాలను నడుపుతున్న శ్రీ భగవాన్ సత్యసాయి కమిటీ వారికి మనస్ఫూర్తిగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా నీలో నుండి దుర్గుణాలను వదిలి నీతో ఉన్న సద్గుణంతో మానవళి అంతటా నీ మానవత్వాన్ని చాటుకోమని తెలియజేశారని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గుర్తు చేశారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ముందుకు విచ్చేసి సేవలను అందిస్తున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు.

నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆశ్రమానికి సరుకులు అందజేత

పొదిలి **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే ఈరోజు అనంతపురం కి చెందిన శ్రీ సత్యసాయి వృద్ధాశ్రమానికి సంబంధించి నిర్వాహకులు బట్టలు కలెక్షన్ మరియు నిత్యవసర వస్తువులు కలెక్ట్ చేసి ఆశ్రమంలో నిరుపేదలకు అందిస్తున్న విషయం తెలిసి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సహాయకులు రాధా గారి చేతులమీదుగా 3000 రూపాయలు గల నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది ఈ సరుకులను సకాలంలో వృద్ధులకు అందివ్వమని వృద్ధాశ్రమం నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాధా మరియు ఫౌండర్ నరసింహారావు పాల్గొన్నారు

ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశం

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా దేవినేని అవినాష్ బాధ్యతల స్వీకరణ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందిగామ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఉమ్మడి కృష్ణాజిల్లా శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జగన్మోహన్ రావు మాట్లాడుతూ దేవినేని అవినాష్ యువకుడు, ఉత్సహవంతుడు ఆయన జిల్లా అధ్యక్షులు గా నేడు బాధ్యతలు స్వీకరించటం శుభపరిణామం అని అన్నారు. ఆయనకు పార్టీ నాయకులు అందరు సహకరించాలని కోరారు. ప్రజలకు పూర్తిస్థాయి మేలు చేసింది గత మన వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ఎందుకు ఓడించము అని ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంపద సృష్టి పేరుతో ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని,బెల్ట్ షాపు లను ప్రోత్సహిస్తున్నారు అని పేర్కొన్నారు. వైసిపి శ్రేణులు అందరూ కలిసి అవినీతి కూటమి ప్రభుత్వం పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ రిజినల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , మాజీ మంత్రి పేర్ని నాని, నియోజకవర్గ ఇన్చార్జిలు, మరియు జిల్లా స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్ సిమెంట్ ఐరన్ అండ్ హార్డ్వేర్ షాప్ ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

హసన్ పర్తి మండలం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** హసన్ పర్తి 66వ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ వెంకటేశ్వర హార్డ్వేర్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ శ్రీనివాస్ వ్యాపారంలో మంచి లాభాలను పొందాలని, తద్వారా పదిమందికి పని కల్పించే విధంగా ఎదగాలని భగవంతుని కోరుకుంటున్నాను అనంతరం ఆరూరి రమేష్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పెద్దమ్మ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బిజెపి కార్యకర్తలు, వివిధ పార్టీ నాయకులు,నగర ప్రముఖులు, మిత్ర బృందం,తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి

హసన్ పర్తి మండలం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** మడికొండ సత్యసాయి గార్డెన్స్ లో స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కూతురు నిఖిత రెడ్డి – అవినాష్ రెడ్డి ల వివాహానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క మరియు మహబూబాబాద్ ఎంపీ శ్రీ బలరాం నాయక్ గార్లతో కలిసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ నగరం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ద్రుష్టి..

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికా

హసన్ పర్తి మండలం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** భద్రకాళి బండ్, మాడ విధులను పరిశీలించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యేలు. వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు వరంగల్ హంటర్ రోడ్డు లోని భద్రఖాళీ బండ్ ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సి బస్వారాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ లు ప్రవీణ్య,సత్య శారదా లతో కలిసి పరిశీలించారు. బండ్ ఆవరణలో కలియ తిరిగిన మంత్రి ఇరిగేషన్, కూడా అధికారులతో చెరువు పూర్తి విస్తీర్ణం చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రఖాళీ అమ్మవారిని దర్శించికుని, మాడ విధుల పనుల పురోగతిని పరిశీలించారు. ఆలయ అర్చకులు మంత్రి కి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఇవి.శ్రీనివాస్ రావు, ఆనంద్,కార్పొరేటర్లు మామిండ్ల రాజు, పోతుల శ్రీమాన్,ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. అన్నదాతకు శాపం..

తూ తూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

24 గంటల్లో ధాన్యం కొనుగోలు చేపట్టాలి..లేనియెడల రైతుల పక్షాన పోరాటం చేస్తాం

సుంకె రవిశంకర్ మాజీ శాసన సభ్యులు చొప్పదండి

కరీంనగర్,జనం రిపోర్టర్,నవంబర్ 03: చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామలలో ఫాక్స్ సెంటర్ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. గంగాధర మండలం కురిక్యాల ధాన్యం కొనుగోలు ఫాక్స్ సెంటర్ సందర్శించారు. అనంతరం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.... చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామాలలో వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీని పూర్తిగా విరమించుకోవాలని, రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యాని కి ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏ రైస్ మిల్లుకు కూడా ధాన్యం కొనుగోలు అలాట్మెంట్ ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారని, రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇస్తే తప్ప కాంటాలు కావని, కాంటాలు అయిన ధాన్యం రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి రైస్ మిల్లులకు అలాట్మెంట్ కేటాయించి కేంద్రాల్లోని ధాన్యాన్ని తరలించాలని ఆయన కోరారు.కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, రైతులు ఉన్నారు.

శ్రీ దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్తీక వనసమారధన

రేపల్లె /నవంబర్ 03(జనం రిపోర్టర్): శ్రీ దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీకవన సమారాధన ఆదివారం స్థానిక శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగింది ఈ సందర్భంగా సమాఖ్య కార్యదర్శి పివిఎస్బి శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక సమారాధన కార్తీక మాసం మొదటి ఆదివారం నా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు బ్రాహ్మణులంత ఒక్కటిగా ఉండి ఏకతాటిపై నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు కార్తీక్ వన్ సమావేశం రోజున కుటుంబాల సమేతంగా హాజరై ఆటపాటలతో సంతోషంగా గడుపుతూ స్వామివారి సన్నిధిలో ఉండటం మహాభాగ్యం అన్నారు శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉసిరి చెట్టు కింద భోజనాలు చేయడం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో కోనూరు సతీష్ శర్మగారు మేడూరి శ్రీనివాస్ దీక్షితులు ప్రసంగిస్తున్నారు రొంపిచర్ల విజయ సారథి మోహన్ రావు సమైక్య సభ్యులు పాల్గొన్నారు

ఈ నెల 9 వ తేదీ సిపిఎం

పట్టణ రెండో మహాసభను జయప్రదం చేయాలి

రేపల్లె /నవంబర్ 03(జనం రిపోర్టర్): భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) రేపల్లెపట్టణ 2వ మహాసభ నవంబర్ 9 నా జయప్రదం చేయాలని ..సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్లి పిలుపు ...ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయంలో జరిగినా సమావేశంలో నవంబర్ 9వ తేదీనా,రేపల్లెలో,మైనేని. సీతారామయ్య కళ్యాణమండపంలో మహాసభ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు,సిపిఎం అఖిలభారత మహాసభలు నేపథ్యంలో క్రింది స్థాయివరకు 3 సంవత్సరాలకు ఒకసారి గతఉద్యమాలను సమీక్షించుకొని, నూతనకమిటీలు ఎన్నిక,భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకునేందుకు జరిగే మహాసభలో భాగంగా రేపల్లె పట్టణంలో బలు ప్రజాసమస్యలపై తీర్మానాలు చేయుటం ఎజెండాగా మహాసభ జరుగుతుంది,ఈ మహాసభకి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి,జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తదితర నాయకులు హాజరవుతారు.కావున రేపల్లె పరిధిలో సిపిఎం సభ్యులు,సానుభూతిపరులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన మెజార్టీ ఇవ్వలేదు.ఎన్డీఎ పక్షాల మద్దతుతో కేంద్రప్రభుత్వం ఏర్పడినా గత ఆర్థికవిధానాలనే దూకుడుగా అమలు చేస్తున్నది.కార్పొరేట్ల కోసం జమిలీ ఎన్నికలంటూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నది.ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు సనాతన ధర్మం పేరుతో హిందూత్వ ఎజెండాను ప్రజలపై రుద్దుతున్నది.ప్రజా ఉద్యమాలను, పౌరహక్కులను కాలరాసేందుకు కొత్త న్యాయచట్టాలను తెచ్చింది.రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రాంతీయ పార్టీలను బెదిరిస్తూ రాష్ట్రాల హక్కులను హరిస్తున్నది. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ఏపికి బిజెపి ద్రోహం చేస్తున్నది.రాష్ట్రంలో వైసిపిని ఓడించి అధికార పగ్గాలు చేపట్టిన తెలుగుదేశం కూటమి ఇచ్చిన హామీలు అమలుకు పూనుకోలేదు. ప్రజలపై విద్యుత్ భారాలు మోపారు. సిపియస్ రద్దుపై వెనుకడుగు వేస్తున్నది. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టడాన్ని గతంలో వ్యతిరేకించి ఇప్పుడు అమలుకు పూనుకున్నారు.రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్రం వివక్షత చూపుతున్నది.రాజధాని నిర్మాణానికి గ్రాంట్ ఇవ్వకుండా అప్పుతో సర్దుకోమంటున్నది.తమ మద్దతుతో కేంద్రం నడుస్తున్నా విభజనహామీలు అమలు చేయించుటలో టిడిపి మెతక వైఖరి అవలంబిస్తుంది.రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతూ మత ఎజెండా ముందుకు తెస్తున్నది. మతోన్మాదుల ఉచ్చులో పడకుండా ప్రజాసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి.నిధులు రాబట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి.నిరంతరం ఉద్యమ బాటలో ఉండే సిపిఎం రేపల్లె పట్టణ 2వ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం నేతలు కె.ఆగస్టిన్,కే.రమేష్ ,జి.దానియేలు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెండు తీస్తా

మండలాన్ని చుట్టేసిన ఎస్ఐ మాధవ రావు

గతంలో బెల్టుషాపుల షాపులపరిచర ప్రాంతాలను తనిఖీ చేసిన ఎస్ఐ

(హనుమంతునిపాడు నవంబర్ 3 జనంరిపోర్టర్): హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు మండలాన్ని జల్లెడ పడుతున్నాడు. రోజువారి తనిఖీలలో భాగంగా ఆదివారం మండలాన్ని చుట్టేచాడు.గత కొంత కాలంగా మందు బాబులపై ఉక్కు పాదంమోపిన ఆయన గతంలో బెల్ట్ షాపులు నిర్వహించిన మండలంలో ని ఎలికావారి పల్లి, రెడ్డెంవారి పల్లి, హనుమంతుని పాడు గ్రామాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తానిఖీలు నిర్వహిచారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఒక్కోరిని బెండు తీస్తానని హెచ్చరించారు. అనంతరం పలు వాహనాల పత్రాలను, వాహనాలు నడిపేవారి లైసెన్ లను పరిశీలించారు.

పగడాల వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న దద్దాల



(కనిగిరి నవంబర్ 3 జనంరిపోర్టర్): కనిగిరి మండలం ఎరువారిపల్లి పంచాయతీలో పగడాల వారి పుష్పాలంకరణ వేడుకల్లో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం పాల్గొన్నారు. చిన్నారి పగడాల నాగ స్రవంతిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి,సర్పంచ్ దమ్ము వెంకటయ్య , ఖాసీం,నాగయ్య,కృష్ణారెడ్డి , రమణయ్య, రాహుల్,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఆటో జగన్ పాల్గొన్నారు..

దళిత తహసిల్దార్ పై అధికార పార్టీ కాంగ్రెస్ నేత దాడి అమానుషం

ఆత్మకూర్ వనపర్తి జిల్లా /నవంబర్ 03(జనం రిపోర్టర్): ఇటిక్యాల ఎమ్మార్వో నరేందర్ పై దాడిని ఖండించిన ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ నాయకుల అరాచకాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సేవ చేసే అధికారుల పైన తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. తాజాగా ఇటిక్యాల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రభాకర్ రెడ్డి మండలంలో మల్లిపూర్ వర్కర్ ను మార్చాలంటూ ఎమ్మార్వో నరేందర్ పై తీవ్ర ఒత్తిడి చేయడమే కాకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయన పైకి బాటిల్ విసిరి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన శుక్రవారం జోగులాంబ జిల్లా ఇటిక్యాలలో చోటుచేసుకుంది. మండలంలోని మునగాలలో మల్లిపుల్ వర్కర్ ను మార్చాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రభాకర్ రెడ్డి కొన్ని రోజులుగా గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉన్న తాసిల్దార్ నరేందర్ పై ఒత్తిడి తెస్తున్నాడు. ఇందుకు తహసిల్దార్ మల్లిపుల్ వర్కర్ ను తొలగించాలనే విషయమై ఎంపీడీవో, ఎంపీవో లను సంప్రదించి శనివారం గ్రామసభ ఏర్పాటు చేయాలని చాటింపు వేయించారు. గ్రామసభ వేయకుండానే మల్లిపుల్ వర్కర్ ను తొలగించాలని గ్రామసభ పెట్టి గొడవలు సృష్టించాలనుకుంటున్నారా మేం చెప్తే తీయాల్సిందే అంటూ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం విధుల్లో ఉన్న తహసిల్దార్ నరేందర్ ను దుర్భాషలాడుతూ ఆయన పైకి వాటర్ బాటిల్ విసిరి కొట్టి దాడి చేశారు. అక్కడే ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది వెంటనే స్పందించి గొడవ కాకుండా నిలువరించారు. ఈ విషయమై తహసిల్దార్ ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ కు ఫిర్యాదు చేశారు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఫిర్యాదు చేస్తే శనివారమైన ఎస్సై ఎలాంటి కేసు నమోదు చేయ లేదు. తహసిల్దార్ పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో తాసిల్దార్ మనోవేదనకు గురయ్యారు. ఒక అధికారిపై నాయకుడు ఇష్టానుసారంగా దుర్భాషలాడి దాడి చేస్తే పోలీసులకు చెప్పిన పట్టించుకోక పోతే ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని సహ తహసిల్దార్లు గద్వాల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇందుకు స్పందించిన కలెక్టర్ అధికారులపై దాడులకు పాలుపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కానీ ఇలా అధికారి పై దాడి జరగడం ఒక దళిత ఉద్యోగి అయినందున దాడి చేసిన ప్రభాకర్ రెడ్డి తన అనుచరుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు దండు శీను ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నాం. అట్టి దాడి చేసిన ప్రభాకర్ రెడ్డి తన అనుచరుల పైన చర్యలు తీసుకోకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ పై దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎం ఎస్ పి నాయకుల ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేసి ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఎం ఎస్ పి వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జపాగ లక్ష్మణ్, ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఎనుముల సోంబాబు, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఏకే కురుమూర్తి, బాలమన్యం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిషోర్, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు టి జానక రాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజ్జపాగ మాసన్న, దేవరపల్లి మాజీ సర్పంచ్ కురుమన్న, బోరెల్లి రాము, రిటైర్డ్ ఫైర్ ఉద్యోగి రాములు, సహదేవుడు, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి....

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్....

రామగుండం /నవంబర్ 03(జనం రిపోర్టర్): రామగుండం:నవంబర్ 03. జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా, ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగా వద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చుని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

శంకరపల్లి మండల కేంద్రంలోని మాల దశరథ్ నూతన గృహాన్ని ప్రారంభించిన

ఊరెళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల /నవంబర్ 03(జనం రిపోర్టర్): చేవెళ్ల నియోజకవర్గం లోని ఊరెళ్ళా గ్రామానికి చెందిన మాల కుటుంబానికి చెందిన దశరథ్ మంజుల వారి ఆధ్వర్యంలోశంకర్పల్లి మండల కేంద్రంలోని కాయ కష్టం చేసి ముగ్గురి కుమారులను, మరియు ఒక కుమార్తెను కనువిను ఎరుగని కాయ కష్టం చేసి డబ్బులు సంపాదించి శంకర్పల్లి మండల కేంద్రంలోని దైవిక్ ప్రెజెన్సీ అనే అపార్ట్మెంట్లో ఉండడానికి ఇల్లు వినియోగించుకున్న ఘనుడైన మాల దశరథ్. కాయ కష్టం చేసి డబ్బులు సంపాదించి ఉండటానికి ఇల్లు సంపాదించుకోవాలని ఆలోచనతో చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళా గ్రామాన్ని వదిలి గత 15 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా శంకర్పల్లి మండల కేంద్రంలోని ఇల్లు కిరాయికి తీసుకొని ముగ్గురి కుమారులను మరియు ఒక కుమార్తెను పొందిన మాల దశరథ్, నేను మా ఊరి వదిలి వచ్చాను కానీ ఇక్కడ వచ్చిన సుఖ సందర్భంగా గ్రామంలో నా పేరు ఉండాలంటే ఇక్కడ నేను ఉండటానికి ఒక ఇల్లును సంపాదించాలని ఆలోచనవచ్చింది,ఆ వచ్చిన ఆలోచన శుభ సందర్భంగాభార్య అయినటువంటి మంజుల దశరథ్ కు ఉన్నటువంటి ముగ్గురు కుమారులు అందరూ కలిసి ఆత్మ బంధువులతో ఒక సమావేశం నిర్వహించారు అది ఏమిటంటే మనము గతంలో ఉన్న ఊరెళ్ళా గ్రామాన్ని వదలి కట్టుకున్న వస్త్రాలతో అక్కడి నుండి ఇక్కడ శంకరపల్లి వచ్చాము ఇంటిని కిరాయికి తీసుకొని గత పది సంవత్సరాలు సంసారాన్ని సాధించానని దశరథ్ అన్నారు. దశరథ్ అన్న మాటలకు వారి యొక్క కుమారులు అయినటువంటి పెద్ద కుమారుడు నందకిషోర్, రెండవ కుమారుడు దుర్గ ప్రసాద్, మొరవా కుమారుడు, సాయి కిరణ్ అటువంటి కుమారులతో రాత్రి బవులు సమావేశాన్ని నిర్వహించారు, ఎందుకనగా మనమందరము మన గ్రామాన్ని వదిలి చేవెళ్ల మండలాన్ని వదిలిపెట్టి శంకరపల్లి మండలంలో ఆకలి కేకలతో మన ఊరి వదిలి వచ్చాము కాబట్టి శంకరపల్లి లో ఉండటానికి ఇల్లు సంపాదించాలని కుమారులతో సమావేశాన్ని

నిర్బంధించిన కండి దశరథ్, ఆ సమయపాలనలో వారు మాట్లాడకుండా సమయంలో వారి యొక్క బాబాయ్ దేవేందర్. ధన లక్ష్మి వారి యొక్క సూచనలు తెలుసుకొని వారి అభిప్రాయం మేరకు అదేవిధంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ జాంగిర్ తో సమావేశం నిర్వహించారు.. మేము గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో ఉన్నాము మాకు ఎలాంటి ఆధారాలు లేవు దానికి మీరు గ్రామానికి చెందినటువంటి అధిపతులుగా ఉన్నారు కాబట్టి మా సమస్యను పూర్తిగా మీరే నెరవేర్చాలని గ్రామ మాజీ సర్పంచి జాంగిర్ తో వేడుకున్నారు. వెంటనే గ్రామ మాజీ సర్పంచ్ జాంగిరి అయినటువంటి ఆదేశాల మేరకు కనుమ సమయంలో మాట్లాడుతూ మీరు ఎక్కడికి వెళ్ళినా ఎలా వెళ్లిన తిరిగి వచ్చేది మళ్ళీ ఊరేళ్ల గ్రామానికి మీరు మీ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమేతంగా ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలని గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సమస్యలు ఉన్న నా వంతు సహకారంతో తీర్చు జీవితాన్ని గ్రామం మాజీ సర్పంచ్ జాంగిర్ వారికి పూర్వ హాయ్ సాగర్ అందిస్తారని ఆదేశాలు జారీ చేశారు.

వారు ఇచ్చిన ఆదేశాల మేరకు గత 20 సంవత్సరాల నుండి ఊరెళ్ళ గ్రామం విడిచి శంకర్పల్లి మండల కేంద్రంలోని కాయ కష్టం చేసి ఒక ఇల్లును ఆదాయంలో చేసుకున్నామని దశర మాజీ సర్పంచిని పేర్కొన్నారు. దశరథ్ చెప్పిన మాటలను విని ఆయన ఆధీనంలో ఎప్పుడు వచ్చినాయి నీకు గ్రామములో పూర్తిస్థాయి అందించే విధంగా నేను నా ప్రయత్నం చేస్తానని జాంగిర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా మాల దశరథ్ అయినటువంటి సోదరుడుదేవేందర్ధనలక్ష్మి వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని గ్రామ మాజీ సర్పంచ్ జాంగిర్ కి సమాచారం ఇచ్చారు. ఇచ్చిన సంవత్సరం మేరకు గ్రామ సర్పంచి వెంటనే ఆదేశాల మేరకు మీరు మీ కుటుంబ సభ్యులు ఎక్కడికి వెళ్ళినా ఎలా వెళ్లిన మీకు మీ గ్రామంలో పూర్తిస్థాయి అధికారం ఉంటుందని గ్రామ మాజీ సర్పంచ్ జాంగిరి అవకాశం ఇచ్చారు ఇచ్చిన వెంటనే దశరథ్ వారి కుటుంబ సభ్యులను తోడు నీడగా తీసుకొని శంకర్పల్లి మండల కేంద్రంలోని ఇంటిని కొనుగోలు చేశారు. కొలుపులు చేసిన విషయాన్ని ఊరు ఎల్ల గ్రామం సర్పంచి జాంగిర్ కి సమాచారం ఇచ్చారు సమాచారం అందిన వెంటనే జాంగిర్ మీరు మీ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా ఆనందంగా ఉండాలని వారు వారి కుటుంబ సభ్యులు భగవంతుని ఆశీర్వాదంతో ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ జాంగిరి వారికి తెలిపారు. జాంగిరి ఇచ్చిన ధన్యవాదాలు ఆశీర్వాదంతో శంకరపల్లి లోని ఇంటిని ఖరీదు చేసి నవంబర్ ప్రవేశాన్ని జాంగిర్ తో సత్కరించడం ఎంతో సంతోషం అవుతుందని ఒరేయ్యు గ్రామం ప్రజలు వేడుకుంటున్నారు.

ఆనందం అ"పూర్వం"

14 ఏళ్ల తరువాత ఒకే వేదిక పై కలుసుకున్న "మిత్రబృందం"

రామడుగు /నవంబర్ 03(జనం రిపోర్టర్): అలనాటి మధుర జ్ఞాపకాలను.. బాల్యంలో వారికి ఉన్న తీపి గుర్తులను నెమరు వేసుకోవడానికి ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 14 ఏళ్ల తరువాత వారు చదువుకున్న గ్రామంలో ఒకే వేదికపై కలిశారు..రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని చైతన్య పాఠశాల 2009-10 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు గోపాల్ రావు పేట గ్రామంలోని వైశ్య భవన్ లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సంకిటి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... ఎలాంటి స్వార్థం లేకుండా పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి ఉపాధ్యాయుడు కోరుకుంటాడని... అదేవిధంగా తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు గొప్ప గొప్ప చదువులు చదివి జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే విద్యార్థులు ఉపాధ్యాయులకు ఇచ్చే అసలైన గురుదక్షిణ అని ఆయన అన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్కటిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆడెపు మనోజ్ కుమార్,వీరస్వామి,రవికుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

సోషలిస్టు సమాజంకై పోరాడుదాం...!

అమరుల త్యాగాలను ఎత్తి పడదాం....

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్....

రామగుండం/నవంబర్ 03(జనం రిపోర్టర్): భూమి, బుక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుంచి 9 వరకు సంస్మరణ సభలు జరపమని ,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, ఆదివారం నాడు రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉన్న అమరుడు కత్తేరమల్ల పోచన్న స్మారక స్థూపం వద్ద జరిగిన సభకు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ గూడూరి వైకుంఠం అధ్యక్షత వహించగా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ.. అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరింత ఎరుపెక్కి విధంగా మనమందరం పనిచేయాలని, అలా పని చేసినప్పుడే మనం అమరవీరులకు ఇచ్చే గౌరవం అని అన్నారు.అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన సమయం వచ్చిందని, వారి ఆశయ సాధన కోసం నిరంతరం విప్లవ బాటలో పేదల రాజ్యం కోసం పోరాటం చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల. రమేష్ , అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి. వెంకన్న జిల్లా నాయకులు గూడూరి. వైకుంఠం, మార్త. రాములు గొల్లపల్లి. చంద్రయ్య తీగుట్ల. రాములు, పెండ్యాల. ఓదెలు, కలువల. రాయమల్లు, గుండ్ల పోశం తదితరులు పాల్గొన్నారు.

పేదలను బానిసలుగా తయారు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ

అమరచింత వనపర్తి జిల్లా **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను బానిసలుగా తయారు చేస్తున్నాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కృష్ణ ఆరోపించారు. మరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతులకు కృష్ణ, రాష్ట్ర నాయకులు సూర్యం సిహెచ్ రామచందర్ హాజరయ్యారు. లెనిన్ మరణించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా కార్యాలయంలో అమరులకు విప్లవజోహాలను అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గ చైతన్య పోరాటాలకు కమ్యూనిస్టుల ఆచరణ కార్యాచరణ ఉండాలని పిలుపునిచ్చారు. దోపిడీకి వ్యతిరేకంగా దేశంలో కార్మిక వర్గ రైతు ఉద్యమాల్లో ఆయా వర్గాలను మమేకం చేస్తూ మన విప్లవ కమ్యూనిస్టు పార్టీ కార్యాచరణ ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసి లను ప్రైవేటుపరం చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ వివక్షతకు అణిచివేతకు వ్యతిరేకంగా కార్మిక వర్గాలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమరులు కోరిన రాజ్య స్థాపన కోసం ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు హనుమంతు అరుణకుమార్ ప్రసాద్ కే రాజన్న సి.రాజు సాంబశివుడు గణేష్ సామెల్ మస్లమని కురుమన్న తోపాటు ఉమ్మడి జిల్లా మాస్ లైన్ నాయకులు పాల్గొన్నారు.

ఆశ్రమ పిల్లలుకు అండగా నిరంతరం అండగా ఉంటాం.....

రామగుండం తబితా ఆశ్రమాన్ని సందర్శించిన అర్జీ- 1 జిఏం అనిత లలిత్ కుమార్.....

రామగుండం/**నవంబర్ 03(జనం రిపోర్టర్):** రామగుండం తబితా ఆశ్రమంలో అర్జీ -1 జిఏం అనిత లలిత్ కుమార్ లు కుటుంబసమేతంగా రామగుండం తబితా ఆశ్రమాన్ని సందర్శించి, పిల్లలతో కాసేపు గడిపి పిల్లలందరికీ స్వీట్స్, చక్లెట్స్, కేక్స్, కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిల్లలందరికీ నిరంతరం మా వంతుగా పిల్లలకు పూర్తి సహయ సహకారలు ఉంటాయన్నారు.

90 ఏళ్లు నిండిన అమ్మమ్మకు పాలాభిషేకం నిర్వహించిన మాజీ సర్పంచ్

అమరచింత (నర్వ) **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అమ్మమ్మకు ఓ మాజీ సర్పంచ్ పాలాభిషేకం నిర్వహించి అమ్మమ్మ పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ స్వాతి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి. తన అమ్మమ్మ జీనుగుల లక్ష్మమ్మ 90 వసంతాలు పూర్తిచేసుకుని ఆరోగ్యంగా ఉన్న తన అమ్మమ్మ నివాసమైన కల్వకుర్తిలో ఆదివారం ఆమె పాదాలకు స్వాతి భర్త బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కాలంలో తల్లిదండ్రులు వృద్ధులైతేనే అనాధాశ్రమంలో చేర్పించే రోజులివి. అమ్మతోపాటు అమ్మమ్మని కూడా ఎప్పటికప్పుడు యోగక్షేమాలు తెలుసుకుంటూ అమ్మమ్మను కూడా ఆరోగ్యంగా చూసుకుంటున్న స్వాతి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని పలువురు అభినందించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు అలవెన్స్ చెల్లింపునకు అంగీకరించిన ఎన్టిపిసి యజమాన్యం...

రామగుండం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** 2022 ఆగస్టులో ఎన్టిపిసి యాజమాన్యంతో జరిగిన అగ్రిమెంటు లో భాగంగా, 1020/-రూ పెరిగిన అలవెన్సులకు సంబంధించిన ఏరియర్స్ బకాయిలను నవంబర్ 15 లోగ కార్మికులకు చెల్లించడానికి ఎన్టిపిసి యాజమాన్యం అంగీకరించిందని, ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలియజేశారు.గత 2022 ఆగస్టులో కార్మికసంఘాలతో కుదిరిన ఒప్పందం ప్రకారం అలవెన్సులపై 1020/-రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉందని, అయితే ఎన్టీపీసీ ప్రాజెక్టులో పని చేస్తున్న కొద్ది మంది కాంటాక్ట్ కార్మికులకు మాత్రమే పెరిగిన వేతనాలు అందాయని, చాలా లోకేషన్ లో పెండింగ్లో ఉన్నాయని, ఈ విషయంలో గతంలో హెచ్ఆర్ అధికారులతో, జేఏసీ కార్మిక సంఘాలు పలుదఫాలుగా చర్చలు జరపడం జరిగిందని, హెచ్ఆర్ ఏజీఎం సిక్తర్, అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకుని ఏరియర్స్ బకాయిల చెల్లింపునకు సంబంధించిన సర్కులర్ ను కాంట్రాక్టర్లకు జారీ చేశారని, కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏరియర్స్ బకాయిలను నవంబర్ 15వ. తేదీ లోపు చెల్లించడానికి అంగీకరించారని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కార్మిక సంఘాల నాయకులు సిఐటియు నాంసాని. శంకర్, దండ. రాఘవరెడ్డి, ఐఎఫ్టియు చిలుక. శంకర్, నాగభూషణం, టిఎన్టియుసి ఏ. శ్రీనివాస్, ఏఐటియుసి ఆర్. లక్ష్మణ్, ఐఎన్టీయూసీ బి. చందర్, గోదావరియూనియన్ ఆర్. రాజమల్లయ్య, టిఆర్ఎస్ ఈ.భూమయ్య, సిహెచ్. సత్యం, హెచ్ఎంఎస్ డి. సత్యం,బిఎమ్ఎస్ టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్స్ ను ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి/**నవంబర్ 03(జనం రిపోర్టర్):** వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య స్పెషాలిటీ క్లినిక్స్ ను ఈరోజు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందిస్తూ.. పేద ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ జోత్స్న లకు చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, మోముల రాజ్ కుమార్, లక్ష్మీ నివాస్ రాటి, మోనిగారి శేఖర్, గోపాల్ రెడ్డి, సంగప్ప, బందెప్ప గౌడ్, సంగప్ప, హాస్పటల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కార్పోరేట్ సంస్థల గుత్తాదిపత్యాన్ని వర్గ పోరాటాలతో నిర్మూలించినపుడు మాత్రమే అమరులకు నిజమైన నివాళి....

జేవి చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యధర్శి వర్గ సభ్యులు, ఎం శ్రీనీవాసు ఐఎఫ్టీయు రాష్ట్ర కార్యదర్శి.....

భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు
నక్సల్బరి, శ్రీకాకుళం, తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం
గోదావరి
ప్రతిఘటన పోరాట
అమరవీరుల సంస్మరణ సభ
CPI(ML)
జిల్లా కమిటీ
అమర వీరులకు విప్లవ జోహార్లు
సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ
పెద్దపల్లి జి
CPI ML
న్యూడెమోక్రసీ

రామగుండం **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** భూమి, భుక్తి, ఈదేశ విముక్తికై అసువులు బాసిన అమరుల స్మరిస్తూ..ఆదివారం ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న అధ్యక్షతన, "సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ ప్రారంభం కు ముందు 2 నిమిషాలు అమరవీరులను స్మరిస్తూ, మౌనం పాటించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యధర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు , ఐఎఫ్టీయు రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీ నివాస్ లు మాట్లాడుతూ.. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు లో బాగంగా, ప్రతి సంవత్సరం నవంబర్ 01 నుండి 09 వరకు భూమి, భుక్తి, ఈదేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు విప్లవకారుల "సంస్మరణ సభ" ను జరుపుకుంటామని, ఈ రోజు జరిగే ఈసభ లో కేంద్ర, రాష్ట్ర నాయకులతో పాటు పెద్దపల్లి జిల్లా నాయకులు, కార్యకర్తలు ,పార్టీ సభ్యులు అనేక మంది దేశంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం కోసం పోరాడుతూ, అమరులైన వారందరికీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తుందని, వారి త్యాగాలను, ఆదర్శాలను, స్ఫూర్తిని నింపుకొని భవిష్యత్ కార్యాచరణకు శపథం తీసుకుంటున్నదని అన్నారు. మార్క్సిజం, లేనినిజం మావో ఆలోచన విధానాన్ని ప్రాపంచిక దృక్పదంగా ఎంచుకుని, మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఉత్తేజితమై దేశంలో అనేక రైతాంగ పోరాటాలు, శ్రీకాకుళ గోదావరి లోయ పోరాటాలు ముందుకు వచ్చాయని, దేశంలో కొనసాగుతున్న అర్ధ వలస అర్ధ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటి వేళ్ళతో సహా కూల్చివేయకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావు అనేది గత ఏడున్నర దశాబ్దాల ఆచరణ రుజువు చేసిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తూనే పాలకులు ముందుకు తెస్తున్న అభివృద్ధి నిరోధక, దోపిడీ, అణిచివేత విధానాలపై సంఘటిత, సమరశీల, ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిస్తూ ప్రతిఘటన పోరాటాలను మరింత పదును పెట్టుకొని మును ముందుకే సాగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.ఆ అవసరాలకు అనుగుణంగానే రాష్ట్రంలో గత పది ఏళ్లకు పైగా విడివిడిగా ఉండీ పనిచేస్తున్న రెండు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు ఒకే పార్టీ గా ఐక్యమయ్యే వైపుగా ముందుకు సాగుతున్నాయని, ఈ ఐఖ్యత లో భాగంగానే "సంస్మరణ సభ" నిర్వహించు కుంటున్నామనని అన్నారు.ఇంకా ఈ సభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ. క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు ఇ.నరేష్, ఇ. రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బి. అశోక్, పి సి కె ఎస్ జిల్లా కార్యదర్శి చిలుక.శంకర్, పి ఓ డిబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జ్యోతి, అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల.రాజన్న, అఖిలభారత రైతు-కూలీ సంఘం అధ్యక్షులు మేరుగు. చంద్రయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి.మల్లేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కె.లింగమూర్తి, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఆరుమూళ్ళ. తిరుపతి తదితరులు ప్రసంగించారు. అనంతరం సభలో అమరవీరుల ను స్మరిస్తూ అరుణోదయ కళాకారులు అమరవీరుల గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో బి.బుచ్చయ్య, ఎం. దుర్గన్న, కె. మొగిలి, ఎం. కొమరయ్య,ఎడ్ల రవికుమార్, బి. కొమురయ్య, ఆర్. రాయమల్లు, పుష్పక దేవయ్య, బొంతు ఆనంద్, పైడిపల్లి రమేష్, గొట్టె శంకర్, వేల్పుల. సాంబయ్య, కలువల. మహెందర్, పి. వెంకటస్వామి, డి. బుచ్చమ్మ, ఇ. బాబు, కె. వెంకటస్వామి, ఎస్. రవి, సుధాకర్, ఎస్. రాయ మల్లమ్మ, పి. లక్ష్మి, స్వరూప, మంగ తదితరులు 300 మంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను మరియాద పూర్వక కలిసిన నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, రావు గారి వెంకట్ రెడ్డి .!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** నవాబుపేట మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి చిట్టెపు మల్లారెడ్డి, రావు గారి వెంకట్ రెడ్డి ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినటువంటి మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల సమస్యలు మరియు వికారాబాద్ జిల్లా పరిధిలోని సమస్యలను చిట్టెపు మల్లారెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు ఎవరిని అడిగితే ఏమి సమాచారం వచ్చునో అనే విధంగా పార్టీ పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్న సమస్యను దృష్టిలో ఉంచుకొని చిట్టెపు మల్లారెడ్డి మరియు రావు గారి వెంకట్ రెడ్డి కలిసి ఆదివారం నాడు గాంధీభవన్ కి వెళ్లి రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి మహేష్ గౌడ్ గారితో సమావేశాన్ని నిర్వహించి వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ మండలాల గ్రామ ఆధ్వర్యంలో ఉన్న సమస్యలను పూర్తిగా నెరవేర్చాలని ఆయనతో అన్నారు. నవాబుపేట మండల సీనియర్ నాయకుడు అయినటువంటి చిట్టెపు మల్ల రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు పూర్తిగా నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో మాట్లాడి వికారాబాద్ లోని సమస్యలు పూర్తి అయ్యే విధంగా చేస్తానని ఆయన ఆమె ఇచ్చారు. ఆయన ఇచ్చిన శుభ సందర్భంగా చిట్టెపు మల్లారెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని ఉన్నటువంటి మండల పరిధిలోని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్ది విధంగా వికారాబాద్ జిల్లా అటువంటి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో మాట్లాడి సమస్యను తీర్చి విధంగా చేస్తామని మల్లారెడ్డి హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి ఉత్తమ అధిపతులు అయినటువంటి రేవంత్ రెడ్డి మరియు గడ్డం ప్రసాద్ కుమార్ వారి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను పూర్తి సమకూర్చే విధంగా వారితో మాట్లాడు సమస్యలను తీర్చి దిద్దుతామని మల్ల రెడ్డి అన్నారు. అదేవిధంగా నవాబుపేట మండల మాజీ సర్పంచ్ అధ్యక్షుడు అయినటువంటి రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పరిధిలోని నవాబుపేట మండలంను చిన్న చూపు చూచే విధంగా కనిపిస్తుందని ఆయన అన్నారు.. ఎందుకనగా అంటే వికారాబాద్ జిల్లా పరిధిలోని ఉన్నటువంటి నవాబుపేట మండలం దానికి తోడు నీడగా ఉన్నటువంటి ఎలక్షన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఆదోనిలో ఉప్పల ఉన్నటువంటి చేవెళ్ల నియోజకవర్గంలోకి నవాబుపేట మండలం వస్తున్న శుభ సందర్భంగా అందుకు నవపేట్ మండల పైన వికారాబాద్ జిల్లాకు చెందినటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు కానీ నవాబుపేట మండలాన్ని దొంగలు తొక్కే ప్రయత్నం చేస్తున్నారని రావు గారి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలా కాకుండా నవాబుపేట మండలాన్ని పూర్తిగా ఇలాంటి ఇబ్బందులు సమస్యలు లేకుండా నవాబుపేట మండలాన్ని ఆదర్శంగా తీసుకుని నవాబ్పేట మండలం ని సస్యశ్యామలంగా ఉంచే విధంగా స్థానికులు అయినటువంటి ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చి తిద్దాలని రావు గారి వెంకట్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి కాలే యాదయ్య గత 15 సంవత్సరాల నుండి నవాబుపేట మండలానికి స్థానికులు అయినటువంటి యాదయ్యను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎంతో ఆనందాన్ని సంతృప్తి చెందుతున్న సందర్భంగా అసంతృప్తి సందర్భాన్ని గాలిలో కలుపుతున్న కాలే యాదయ్య అని అంటున్నారు. గత 15 సంవత్సరాల ఆధ్వర్యంలో నవాబుపేట మండలానికి స్థానికులు అయినటువంటి ఎమ్మెల్యే కాలే యాదయ్యను నవాబ్ పేట మండలాన్ని సస్యశ్యామలంగా చేస్తారని రావు గారి వెంకటరెడ్డి అన్నారు. నవాబుపేట మండలానికి ముఖ్యంగా కావలసిన సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఉన్న సమస్యలను పూర్తిగా నెరవేర్చి నవాబుపేట మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అందుకు వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని సస్యశ్యామలంగా ఉండే విధంగా వికారాబాద్ ప్రసాద్ కుమార్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి రామ్మోహన్ రెడ్డి, చేవెళ్లే కాలే యాదయ్యను వీరి నలుగురు ఎమ్మెల్యేలకు ఉన్న సమస్యలను తీర్చి దిద్దాలని నవాబుపేట మండలం సీనియర్ నాయకుడు అయినటువంటి చిట్టపు మల్లారెడ్డి, నవాబుపేట మండలం మాజీ సర్పంచ్ అధ్యక్షుడు అయినటువంటి రావు గారి వెంకట్ రెడ్డి లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడు ను కలిసి సమస్యలను విన్నవించారు..

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతంచేస్తాం

మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు **/నవంబర్ 03(జనం రిపోర్టర్):** ములుగు జిల్లా కేంద్రము లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 16 సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ఇంటర్నేషనల్ స్థాయి లో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క , స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహలు ఉంటాయని కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అని ఒక అనుమానంతో ఉంటారని కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను కూడా వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించానని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని , వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దృష్టి కి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎం పి, ఎం ఎల్ ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి, ఎం పి విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు. విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యహ్నాం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు దారి చూపాలని ఎమ్మెల్యేకు వినతి

రామడుగు/నవంబర్ 03(జనం రిపోర్టర్): రామడుగు మండలంలోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం (ఎస్సీ) కులానికి చెందిన స్మశాన వాటికకు త్రోవ విషయంలో ప్రతిసారి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంటి వద్దకు భారీగా కులస్తులు తరలివచ్చి తమ గోడును విన్నవించుకున్నారు. కొద్ది సంవత్సరాల నుండి స్మశాన వాటికలో తమకుల ఆచారం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నారని కానీ ఇప్పుడు ఇతర కులస్తులు మీకు వెళ్లడానికి త్రోవ లేదు అని ప్రతిసారి దాన సంస్కారాలకు అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు వెళ్లడానికి శాశ్వత త్రోవ చూపాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికుల అనుమతి లేకుండా వారి పేమెంట్ లో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారు...?

సింగరేణి యాజమాన్యానికి సిఐటియు సూటి ప్రశ్న.....

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెబిసిసిఐ సభ్యులు మంద నరసింహారావు....

రామగుండం/నవంబర్ 03(జనం రిపోర్టర్): రామగుండం:నవంబర్ 03. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కార్మికుల అనుమతి లేకుండా, అక్టోబర్ నెల జీతంలో ఒక్కొక్కరికి 500 చొప్పున టెంపుల్ పేరుతో రికవరీ చేసినట్లుగా మా దృష్టికి వచ్చిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు పేర్కొన్నారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప ,కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్తో రికవరీ చేయటం యజమాన్యానికి తగదని, ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీకి సంబంధించిన ఆతరైజేషన్, స్టేట్మెంట్ సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే ఆథరేట్కజేషన్ రికవరీ కొరకు అనుమతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే అట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, ఇలాంటి విషయాలలో ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యం పై ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

గాజులరామారంలో ఘనంగా

కొనసాగుతున్న కోటి దీపోత్సవం

కోటి దీపోత్సవం
శ్రీశ్రీశ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం

కుత్బుల్లాపూర్, /నవంబర్ 03(జనం రిపోర్టర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కైలాష్ హిల్స్ లో పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం, నందు పంతులు మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగుతుంది. ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కేకేఏం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ దేవి ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, స్థానిక నాయకులు పాల్గొని వేద పండితుల సమక్షంలో చిత్తారమ్మ తల్లికి లక్ష గాజుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిత్య కోటి దీపాల వేడుకల కార్యక్రమంలో భక్తులతో కలిసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పీఠాదిపతులు, స్థానిక నాయకులు, స్థానికులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ మానస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మానస హాస్పిటల్
Healthy Mother... Healthy Baby...
ఉచిత వైద్య శిబిరం

నార్పల/నవంబర్ 03(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని శ్రీ తిక్కయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో డాక్టర్ మానస రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. అనంతపురం సాయి నగర్ 3వ క్రాసులోని మానస హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పెర్ల మానస రెడ్డి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మానస రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో తాను పుట్టి పెరగడంతో పాటు ఇక్కడ చదువుకొని తాను డాక్టర్ కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా తాను పుట్టి పెరిగిన సొంత శింగనమల నియోజకవర్గం లోని మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. పేద మహిళల కోసం తాను ఉచిత వైద్య శిబిరం నార్పలలో ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. ఉచిత వైద్యశిబిరానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన సొంత క్లినిక్ లో కూడా పేద మహిళల కోసం తన చేతనైనంత ఉచిత వైద్య సేవలు అందిస్తానని ఆమె తెలియజేశారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే
ఓటు నమోదు చేసుకున్న వారిలో 43% ఇండిపెండెంట్ ఓటర్లే
ఏ పార్టీకి చెందనివారే స్వతంత్రులు
ప్రస్తుత ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లో వీరే కీలకం

I Voted
I Voted

అమెరికా అధ్యక్ష ఎన్నికలపై అటు డెమొక్రాట్‌లు ఇటు రిపబ్లికన్‌లు పూర్తిగా విడిపోయిన నేపథ్యంలో ఒక వర్గం మాత్రం మౌనం వహిస్తోంది. అటు హారిస్‌కు కానీ ఇటు ట్రంప్‌కు గానీ మద్దతు ఇవ్వడంపై వీరు ఎలాంటి నిర్ణయాన్ని వెల్లడించడం లేదు. వారే స్వతంత్ర ఓటర్లు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే. నువ్వా నేనా అన్నట్టు జరుగుతున్న అమెరికా ఎన్నికల్లో ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లో విస్తరించి ఉన్న స్వతంత్ర ఓటర్లే నిర్ణాయకం కాబోతున్నారు.

పెరుగుతున్న స్వతంత్ర ఓటర్ల సంఖ్య

ప్రముఖ శాంపిల్ సర్వే గాలప్ పోల్ డేటా ప్రకారం 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఓటు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 43 శాతం తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా చెప్పుకుంటున్నారు. 27% మంది రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులుగా, మరో 27 శాతం మంది డెమొక్రటిక్ పార్టీ మద్దతుదారులుగా ప్రకటించుకున్నారు. 1990లో కేవలం 32 శాతం మంది ఓటర్లు మాత్రమే తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా ప్రకటించుకున్నారు. కాలంతో పాటు ఇండిపెండెంట్ ఓటర్ల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి.

7 రాష్ట్రాల్లో కీలకం

? అమెరికాలో పార్టీతో అనుబంధం అనేది చాలా సాధారణ మైన అంశం. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమ రీస్‌లో ఓటు వేసేందుకు చాలామంది పార్టీ ఓటర్లుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ప్రైమరీస్ అంటే ఒక పార్టీ నుంచి ఎవరు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేయాలనే విషయంపై జరిగే పోలింగ్. సాధారణ ఓటర్లు ఈ పోలింగ్‌లో పాల్గొంటారు. వీరు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలంటే చాలా రాష్ట్రాల్లో కచ్చితంగా ఏదో ఒక పార్టీ ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఈ డేటా ప్రకారమే చాలామందిని అమెరికాలో డెమొక్రాట్ ఓటర్లు, రిపబ్లికన్ ఓటర్లుగా పిలుస్తారు. అమెరికాలో సర్వే సంస్థలు తాము చేసే సర్వేల ఆధారంగా పార్టీ ఓటర్ల సంఖ్యను లెక్కగడుతోంది. దీని ఆధారంగానే ఏ పార్టీకి ఎంతమంది ఓటర్లు ఉన్నారు అనే విషయం తెలుతుంది. ఈ గణాంకాల ఆధారంగానే చాలా రాష్ట్రాలను బ్లూస్టేట్స్, రెడ్ స్టేట్స్‌గా తెలుస్తారు. డెమొక్రాట్ ఓటర్లు ఎక్కువగా ఉంటే అది బ్లూ స్టేట్ అని రిపబ్లికన్ ఓటర్లు ఎక్కువగా ఉంటే రెడ్ స్టేట్ అని తెలిపోతుంది. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు దాదాపు ఊహించిన దానికి అనుకూలంగానే ఉంటాయి. ఎక్కడైతే రెండుపార్టీల మద్దతు దారుల మధ్య తేడా మూడు శాతం కంటే తక్కువగా ఉంటుందో దానిని బ్యాటిల్ స్టేట్ లేదా పర్పుల్ స్టేట్‌గా పిలుస్తారు. ఇప్పుడు ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్ ఉన్నాయని భావిస్తుండగా..వీటిల్లో ఈ ఇండిపెండెంట్ ఓటర్లే నిర్ణాయక శక్తిగా మారారు.

కొత్త తరం ఓటర్లే ఎక్కువ..

అమెరికాలోని కొత్త తరం ఎక్కువగా స్వతంత్ర భావాలు కలిగి ఉంది. ముఖ్యంగా మిలేనియల్స్ లేదా జనరేషన్ వై ఎక్కువగా ఇండిపెండెంట్ ఓటర్లుగా ఉన్నారని పరిశోధనలో తేలింది. స్వతంత్ర ఓటర్లలో 1981-96 మధ్యలో జన్మించిన జనరేషన్ వైకి చెందిన వారే 36% మంది ఉన్నారు. ఇక తరువాతి తరం అంటే 1997- 2012 మధ్య జన్మించిన జెన్‌జీ స్వతంత్ర ఓటర్లలో 26% ఉన్నారు. అంటే స్వతంత్ర ఓటర్లలో 52% మంది వై, జీ తరంవారే. ఇక ఓటర్ల మూలాలను పరిశీలిస్తే 31% మంది నల్ల జాతీయులు, 52% మంది లాటినోస్, 43% మంది ఏషియన్ అమెరికన్‌లు తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా ప్రకటించుకున్నారు. మాజీ సైనికులు సైతం పెద్ద ఎత్తున తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా చెప్పుకుంటున్నారు. 18-49 సంవత్సరాల మధ్య ఉన్న దాదాపు 59% మంది మాజీ సైనికులు తమను తాము స్వతంత్ర ఓటర్లుగా చెప్పుకుంటున్నారు.

పేరుకే స్వతంత్ర ఓటర్లు

అమెరికన్ అధ్యక్ష ఎన్నికల్లో ఓటువేసే ఈ స్వతంత్ర ఓటర్లపై చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సర్వేల్లో తమను తాము స్వతంత్ర ఓట ర్లుగా చెప్పుకునే వీరంతా నిజంగానే స్వతంత్ర ఓటర్లా? అన్న విషయంపై చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా మీరు ఏ పార్టీ భావ జాలాన్నినమ్ముతున్నారన్నప్పుడు వీరిలో చాలామంది రిపబ్లికన్ లేదా డెమొక్రాట్ పార్టీకి మద్దతుదారు లుగా తేలిందని కీత్ అనే అమెరికన్ పొలిటికల్ అనలిస్ట్ 'ది మిత్ ఆఫ్ ఇండిపెండెంట్ ఓటర్'పుస్తకంలో వివరించడం గమనార్హం. చాలామంది తమను తాము ఇండిపెండెంట్ ఓటర్‌గా చెప్పుకున్నప్పటికీ ఏదో ఒక స్థాయిలో రాజకీయ పార్టీలతో అనుబంధం కలిగి ఉన్నారని పరిశోధనల్లో బయటపడింది. ఈ నేపథ్యంలోనే అమెరికాలో 10 శాతానికి మించి నిజమైన స్వతంత్ర ఓటర్లు లేరని అక్కడి రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

కొత్త అభ్యర్థుల వైపే వీరి మొగ్గు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కొత్త అభ్యర్థుల వైపే ఇండిపెండెంట్ ఓటర్లు ఎక్కు వగా మక్కువ చూపుతున్నా రని గణాంకాలు చెబుతున్నాయి. 2008లో బరాక్ ఒబామా పోటీ చేసిన సందర్భంగా దాదాపు 54% స్వతంత్ర ఓటర్లు ఆయనకు ఓటువేశారు. 2016లో ట్రంప్‌కు 52% మంది ఇండిపెండెంట్ ఓటర్లు మద్దతు పలికారు. ఇక 2020లో జో బైడెన్‌కు అత్యధికంగా 56.5 శాతం మంది మద్దతు తెలిపారు. ఇండిపెండెంట్ ఓటర్లలో 75శాతం మంది ఓటర్లు తమ వ్యక్తిగతమైన ఆర్థిక స్థితిని ప్రభావితం చేయగల అంశాలే తమ ప్రాధాన్యత అని చెబుతున్నారు. 73 శాతం మంది నేరాలను అదుపు చేసేవారికే తమ ఓటు అని చెబుతున్నారు. 63 శాతం మంది అమెరికా తన మిత్రదేశాల కోసం అత్యధికంగా ఖర్చు చేయడం సరికాదంటున్నారు. 57 శాతం అబార్షన్ హక్కులే తమ ప్రాధాన్యత అంటున్నారు 56 శాతం జాత్యహంకారం తీవ్రమైన సమస్యగా పరిగణిస్తున్నారు.

కరువు కనపడలేదా..!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH

ఖరీఫ్ పంట కాలంలో కీలకమైన జులై నుండి సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించడం వాస్తవాన్ని చూడ నిరాకరించడమే అవుతుంది. బాధిత రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకునే దృష్టి సర్కారుకు కొరవడిందనిపిస్తోంది. నిరుడు ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలనే ప్రకటించగా ఆ ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలోని టిడిపి విమర్శించింది. నేడు గద్దెనెక్కాక గత ప్రభుత్వ విధానాన్నే టిడిపి కూటమి కూడా కొనసాగించడంతో మార్పు గురించి వారు చెప్పిన మాటలు ఆచరణలో అమలు కావడంలేదని విదితమవుతోంది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదు. వర్షపాతం, డ్రైస్పెల్స్, పంటల సాగు, దిగుబడి తగ్గుదల, పశుగ్రాస లభ్యత, పనిలేక వలసలు పోవడం తదితర అంశాలను కరువు మండలాల గుర్తింపునకు పరిగణనలోకి తీసుకోవాలి. కానీ డ్రైస్పెల్స్(వర్షానికి వర్షానికి మధ్య అంతరం) ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. రాష్ట్రంలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244, సెప్టెంబర్ చివరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీఫ్ చివరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువుగా ప్రకటించలేదు. నంద్యాల, తిరుపతి జిల్లాలదీ అదే తీరు. అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్నప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు. అలాగే వర్షపాతం వివరాలను నెలల వారీగా, మండలాల వారీగా పరిశీలిస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో 61, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపు లోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్-సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించడం అన్యాయం. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలో అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, కర్నూలు జిల్లాలో మరో మూడు మండలాలను కూడా ఈ జాబితాలో చేర్చాలని రైతులు, వివిధ సంఘాలూ కోరడం అత్యంత న్యాయసమ్మతం. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లోని మరికొన్ని మండలాల్లో కనీసం 30 శాతం దిగుబడి కూడా రాలేదని, మొదటి పంటను తొలగించి మరో పంట వేసినా రెండో పంటలో కూడా దిగుబడి రాక రైతులు నష్టపోయారని వాపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల అసలు పంటలు వేయకపోవడమో, వేసినా పూర్తిగా దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడులు కోల్పోవడమో జరిగింది. సాగయిన పంటలు పూర్తిగా ఎండిపోగా అదును తప్పి వర్షాలు పడటంతో రైతుల శ్రమ వృథా అయ్యింది. కరువు మండలాల ప్రకటనతోనే సరిపెట్టుకోకుండా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పంటల బీమా అమలు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ పరిశీలించి ప్రభుత్వం పునస్సమీక్ష చేసి మిగతా కరువు మండలాలను చేర్చి ప్రకటించడం అవసరం.

ఉక్రోషంతో అమెరికా మరిన్ని ఆంక్షలు

ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు 980 రోజులు నిండాయి. అది ఎప్పుడు ముగుస్తుందో ఎలా అంతం అవుతుందో తెలియని స్థితి. అమెరికా నాయకత్వంలోని నాటో కూటమి దేశాలు ఎన్ని ఆయుధాలు, డాలర్లు ఎన్ని కుమ్మరించినా రోజు రోజుకూ కొత్త ప్రాంతాల్లోకి రష్యా సేనలు చొచ్చుకుపోతున్నాయి. యుద్ధ రంగంలో విజయం మాట అటుంచి నిలదొక్కుకొనేందుకే ఇబ్బందులు పడుతున్నాయని జెలెన్‌స్కీ దళాల గురించి 'ఎకనమిస్ట్' వంటి పత్రికలు రాస్తున్నాయి. అయినప్పటికీ మరోసారి చూడవలె అన్నట్లుగా అమెరికా రంగంలోకి దిగింది. ఇప్పటికే వేలాది కంపెనీలు, వ్యక్తుల మీద, రష్యా మీద అనేక ఆంక్షలను ప్రకటించిన అమెరికన్లు బుధవారం నాడు చైనాతో సహా పన్నెండు దేశాలకు చెందిన మరో నాలుగు వందల కంపెనీలు, కొందరు వ్యక్తుల మీద కొత్తగా ఆంక్షలు విధించించారు. వీటిలో మనదేశానికి చెందిన పందొమ్మిది కంపెనీలు, ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. అటు ప్రజోపయోగానికి, దాన్నే మిలిటరీ అవసరాలకు వినియోగించే కీలక, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలను ఈ కంపెనీలు రష్యాకు సరఫరా చేస్తున్నాయన్నది అమెరికా ఆరోపణ. తమ సాంకేతిక పరిజ్ఞాన అపహరణ, దిగుమతి, కొన్ని రకాల పరికరాలను, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వాటిని భారత కంపెనీలు రష్యాకు మళ్లించి అక్కడ డ్రోన్ల వంటి ఆయుధాల తయారీకి తోడ్పడుతున్నాయని అంటోంది. అలా జరుగుతోందో లేదో ఎలాంటి రుజువులు లేవు. అయితే ఏ నిబంధనల ప్రకారం అమెరికా వందల కోట్ల డాలర్ల ఆధునిక ఆయుధాలు, నగదు ఉక్రెయిన్‌కు అందిస్తున్నట్లు? అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇది రాసిన సమయానికి ఈ పరిణామంపై మన దేశ స్పందనలేదు. ఉక్రెయిన్ వివాదంలో తటస్థ వైఖరితో ఉన్న సంగతి తెలిసిందే. ఎటూ మొగ్గక పోయినప్పటికీ అమెరికా ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు, ఎరువులు, ఇతర వస్తువులు, మిలిటరీ సామగ్రి, ఆయుధాలను మన దేశం కొనుగోలు చేస్తున్నది. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా ఇప్పటి వరకు రష్యా ఆయుధ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయమూ కలిగినట్లు వార్తలు లేవు. అదే విధంగా అంతకు ముందు కంటే ముడిచమురును కూడా ఎక్కువగా ఎగుమతి చేస్తోంది. ఈ కారణంగానే ఉక్రోషంతో మరిన్ని ఆంక్షలకు అమెరికా తెగబడుతోంది. ఉత్తర కొరియా నుంచి వచ్చిన సైనికులు రష్యా తరఫున ఉక్రెయిన్‌లో దాడులు చేస్తున్నారని కూడా కొద్ది రోజులుగా కొత్త పల్లవి అందుకుంది. ఉక్రెయిన్‌లో నాటో దేశాలు వివిధ దేశాల నుంచి రప్పించిన కిరాయి మూకలు రష్యన్ల మీద దాడులకు వినియోగిస్తున్నారనే వార్తలు వెలువడిన పూర్వ రంగంలో రష్యా మీద ఎదురు దాడికి ఉత్తర కొరియాను లాగటం తప్ప ఇంతవరకు అలాంటి ఆధారాలున్నట్లు అమెరికా కూడా చెప్పటం లేదు. రానున్న వారాల్లో వస్తారని ఒకసారి, ఇప్పటికే పదివేల మందిని సిద్ధం చేశారు, శిక్షణ ఇప్పిస్తున్నారంటూ మరోసారి పెంటగన్, సిఐఏ కట్టుకథలను వ్యాపింపచేస్తున్నాయి. అమెరికా రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ పైకి ఎన్ని కబుర్లు చెప్పినా, యుద్ధ రంగంలో ఉన్న ఉక్రెయిన్ మిలిటరీ కమాండర్లు, పశ్చిమ దేశాలకు చెందిన వారు రానున్న ఆరునెలల్లో రష్యా దళాలను అడ్డుకోవటం, అసలు పోరు ఎటుపోతున్నదో అర్థం కావటం లేదంటూ ప్రైవేటు సంభాషణల్లో చెబుతున్నారని 'ఎకనమిస్ట్' పత్రిక రాసింది. ఒకటి రెండు చోట్ల పుతిన్ సేనలను నిలువరించినా అనేక ప్రాంతాల్లో రష్యా చొచ్చుకుపోతున్నదని పేర్కొన్నది.

కొన్ని సార్లు పెద్దగా సాధించిందేమీ లేకపోయినా మొత్తం మీద రష్యా సేనలు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో ముందుకు పోతున్నాయని అమెరికా అగ్రపత్రిక 'న్యూయార్క్ టైమ్స్' కూడా రాసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రష్యా అదుపులోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలలో సగం గత మూడు నెలల్లో సాధించినవే అని, ఉక్రెయిన్ సేనలు డాన్‌బాస్ ప్రాంతంలో నిలవటం కష్టమని నిపుణులను ఉటంకిస్తూ ఆ పత్రిక రాసింది. తాను నేరుగా రంగంలోకి దిగేందుకు నాటో కూటమి భయ పడుతున్నది. ఎన్ని ఆయుధాలిచ్చినా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్నాయి. ఉక్రెయిన్‌లో రోజురోజుకూ శిక్షణ పొందిన సైనికుల సంఖ్య కూడా తగ్గుతున్నది, నాటో ఇచ్చిన ఆధునిక ఆయుధాలను జెలెన్‌స్కీ సేనలకు అందచేస్తే అవెక్కడ రష్యన్ల పరం అవుతాయోమోన్న భయం కూడా ఉంది. అందుకే వినియోగించేందుకు నిపుణుల పేరుతో అమెరికా, ఇతర దేశాల నుంచి పరిమితంగా మిలిటరీని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అక్కడ పరిస్థితి ఇలా ఉంది గనుకనే అమెరికా ఉక్రోషం రోజురోజుకూ పెరిగిపోతున్నట్లు కనిపిస్తోంది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

కాలేజీ అమ్మాయిల స్కూటీ లు ఎటు పాయే..

సీఎం రేవంత్ ట్వీట్ పై డీకే అరుణ ఫైర్..

హైదరాబాద్, : సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పై డీకే అరుణ ఫైర్ అయ్యారు. సోనియా గాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తాం అన్నారని గుర్తు చేశారు. ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఒక్క ఇల్లు మొదల పెట్టలేదన్నారు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్ల కడతారా..? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ సగం మందికి కాలేదన్నారు. సిగ్గులేకుండా రేవంత్ అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం కర్నాటకలో డీకే శివకుమార్ ఫ్రీ బస్ ఎత్తేస్తాం అంటున్నారని తెలిపారు. గ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారని అన్నారు. అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్ కు సిగ్గు ఉండాలన్నారు. ప్రధాని మోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారన్నారు. రూ.500 రూపాయలకే సిలిండర్ లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375 , మరి మీరిచ్చేది ఎంత..? అన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు అన్ని కేంద్రానివే కదా? అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కానీ ప్రజలు మేల్కొన్నారు . అన్ని అర్దం చేసుకుంటారన్నారు. రైతు భరోసా లేదు, కౌలు రైతులకు , కూలీలకు సాయం దిక్కు లేదన్నారు. కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీ లు ఎటు పాయే అన్నారు. 11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అన్నారు. రూ.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టండి అన్నారు. చెప్పిన మాట నిలబెట్టు కోకుండా దబాయించాలని చూస్తున్నారని అన్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదు. కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బంగ్లాదేశ్ లో రోడ్డెక్కిన 30 వేల మంది హిందువులు..

SAVE HINDUS

నేషనల్ డెస్క్: బంగ్లాదేశ్ లో మైనారిటీ వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అక్కడి హిందువులపై దాడి ఘటనలు ఎక్కువ నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్నిచోట్లా హింస చెలరేగుతుంది. తమకు రక్షణ లేకుండా పోయిందని ఆ దేశ హిందువులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే తమపై దాడులను అరికట్టాలంటూ ఛాటోగ్రామ్ నగరంలోని హిందువులు రోడ్డు మీదకు వచ్చారు. ఏకంగా 30 వేల మంది భారీ ర్యాలీ తీశారు. తమకు రక్షణ కల్పించాలని మధ్యంతర సర్కార్ కి విజ్ఞప్తి చేశారు. ప్లకార్డులు, నినాదాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ ర్యాలీ నేపథ్యంలో బంగ్లాదేశ్ పోలీసులు, సైనికులు ఛాటోగ్రామ్ లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అయితే, ప్రజల్లో వ్యతిరేకత, విద్యార్థుల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్ కు పారిపోయింది. ఆ తర్వాత తాత్కాలికంగా ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక సర్కార్ ఏర్పడింది. దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొని, ఎన్నికలు జరిగాక కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు యూనస్ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా కొనసాగుతారని అక్కడి సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా అల్లర్లు ఆగిపోయాయి. అయితే, దేశంలోని మైనారిటీ కమ్యూనిటీ అయిన హిందువులపై దాడులు క్రమంగా పెరిగిపోయాయి. గత ఆగస్టు నుంచి వేలాది మంది హిందువులపై దాడులు, దోపిడీ ఇతరత్రా అకృత్యాలు కొనసాగుతున్నాయని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పలు చోట్ల హిందువులు ర్యాలీలు, నిరసనలకు దిగుతున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై సర్కార్ సీరియస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే

అమరావతి,: ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై సర్కార్ సీరియస్ అయింది. అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన, రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. టెక్నాలజీ సాయంతో పటిష్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. నందిగామ, జగ్గయ్యపేటలో ఇసుక మాఫియా ఆగడాలపై వరుస ఫిర్యాదుల నేపథ్యంలో సీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకొనేందుకు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలతో స్టాక్ యార్డులు, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా చేసే టిప్పర్లకు ఉన్న జీపీఎస్‌లను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీపీ ఆదేశాలు జారీ చేశారు. అనధికారిక ఇసుక డంప్‌లను నిల్వ ఉంచిన, అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలను సీపీ రాజశేఖర్ బాబు ఆదేశించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపం.. హరీష్ రావు ఫైర్

హైదరాబాద్, : గురుకులంలో విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకులానికి చెందిన 60 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారంటూ ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజా పాలనలో అభం శుభం తెలియని పిల్లల భవిష్యత్తు ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు అస్వస్థత గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో విడతల వారీగా విద్యార్థులను చేర్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారికి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటిలేటర్ మీదకు చేరిన ఆ విద్యార్థిని పరిస్థితికి ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. సకాలంలో వైద్యం అందించడంలో ఎందుకు విఫలం అయ్యారు? అని ప్రభుత్వాన్ని గురుకుల యాజమాన్యాలను ప్రశ్నించారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది అని గుర్తుచేశారు. రోజురోజుకి దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలిపే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో హరీష్ రావు మండిపడ్డారు.

మహారాష్ట్ర ఎవరి పక్షం

హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తరువాత జరుగుతున్న మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు దేశంలో ఎంతో ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అయితే అభివృద్ధి, సంక్షేమాలలో దేన్ని మరచినా ప్రజలు సహించరని ఇప్పటికే అనేక ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. కావున కేవలం అభివృద్ధి నినాదంతోనో లేదా సంక్షేమ మంత్రంతోనో అధికారంలోకి వచ్చేద్దామనే తంత్రాన్ని ప్రజలు ఈ మధ్య తిరస్కరిస్తున్నారు. ఈసారి మహారాష్ట్రలో, జార?ండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు.

హర్యానా ఎన్నికల్లో..

హర్యానాలో కిసాన్, జవాన్, పహిల్వాన్ ఆందోళనలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు తోడుగా పదేళ్ల బీజేపీ పాలనపై వ్యతిరేకత కార ణంగా అధికారం మార్పు ఖాయమని అందరూ భావించారు. అలాంటి క్లిష్ట సమయంలో బీజేపీ తన అభ్యర్థులను ముందుగానే ప్రకటించి సంఘటితంగా ప్రచారంలో దూసుకుపోయింది. రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని మలచడంలో ఆర్‌ఎస్ఎస్ బృం దాలు నిర్విరామంగా కృషి చేశాయి. నేరుగా బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయమని కాకుండా దేశ ప్రయోజనాలు, హిందుత్వం, సుపరిపాలన, అభివృద్ధి, ప్రజాసంక్షేమం, అగ్నిపథ్ నియామకాలు, రైతు సమస్యలు వంటి అంశాల గురించి ప్రజలకు విడమరచి చెప్పి ప్రజాభిప్రాయాన్ని బీజేపీకి అనుకూలంగా మలచడానికి ఈ బృందాలు చేసిన కృషి సఫలం కావడం వల్ల అననుకూల వాతావరణంలో కూడా బీజేపీ విజయం సాధించింది. కాగా, హర్యానా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు, బలమైన దళిత నేత కుమారి సెల్జా ప్రచారానికి దూరంగా ఉండటం, ఆప్ పార్టీతో పొత్తు కుదుర్చుకోకపోవడం వంటి చర్యల వలన అనుకూల వాతావరణంలో కూడా కాంగ్రెస్ పరాజయం చెందింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంతో ఖంగు తిన్న బీజేపీకి హర్యానా ఎన్నికల విజయం కొంత సంతృప్తిని మిగిల్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన ఓటమి ప్రభావంతో విపక్ష ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీకి బేరమాడే శక్తి తగ్గింది. 81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీలో 70 స్థానాల్లో ఇండియా కూటమి పక్షాలైన జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నా, సింహ భాగం జేఎంఎంకే దక్కనుందని సమాచారం.

బీజేపీ వ్యూహాలు..

ఇక అసెంబ్లీ సీట్ల పరంగా ఉత్తరప్రదేశ్ తరువాత రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఎన్‌డీఏ, ఇండియా కూటములకు అత్యంత కీలకం. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యుబిటి) ఎన్సీపీ (శరద్ పవార్) కాంగ్రెస్‌తో కూడిన మహావికాస్ అఘాడి (ఎంవీఏ), బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)ల కూటమి మహాయుతి అలయన్స్ మధ్య తీవ్రమైన ద్విముఖ పోటీ నెలకొంది. సిద్ధాంతపరంగా వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీతో పొత్తు వ్యతిరేకించి 2022లో శివసేన పార్టీని చీల్చి ఉద్ధవ్ ఠాక్రేను ముఖ్యమంత్రి పదవి నుంచి దించి బీజేపీతో కలిసి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తరువాత 2023లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని (ఎన్సీపీ) చీల్చి శరద్ పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ మహాయుతి కూటమిలో చేరి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహాయుతి 17 స్థానాల్లో, ఎంవీఏ 30 స్థానాల్లో విజయం సాధించారు. అయితే శాసనసభ ఎన్నికల్లో అంతక న్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఎంవీఏ ఆత్మ విశ్వాసంతో ఉంది. 2019 శాసనసభ ఎన్నికల్లో 147 స్థానాల్లో పోటీ చేసినా హర్యానా ఎన్నికల నుండి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ మహారాష్ట్రలో 85 సీట్లతో సరిపుచ్చుకుని మిత్రపక్షాలతో సయోధ్య నిలుపుకుంది. మహాయుతి కూటమిలో ప్రధాన పార్టీ అయిన బీజేపీ ఇప్పటికే 121 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతోంది. ఆ పార్టీ హర్యానాలో అనుసరించిన ఫార్ములా ప్రకారం చిన్న చిన్న ప్రజా సమూహాలతో ఆర్‌ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాల సభ్యులు సమావేశం అవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 1.25 లక్షల బృందాలతో ఇటువంటి భేటీలు జరిగాయని అంటున్నారు.

ఓట్ల సరళి..

మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీల చీలిక అనంతరం జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సరళిని పరిశీలిస్తే ఇండియా కూటమికి 43.71 శాతం, ఎన్డీఏ కూటమికి 43.55 శాతం ఓట్లు వచ్చినా కానీ 178 శాసనసభ స్థానాలున్న కీలకమైన పశ్చిమ మహారాష్ట్ర, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో మహాయుతి కూటమి కన్నా ఎంవీఏ కూటమి సుమారు 9.73 శాతం ఆధిక్యతలో ఉండటం గమనార్హం. మరాఠ్వాడా ప్రాంతంలో నయితే మహాయుతి కూటమి కేవలం 29 శాతం ఓట్లు తెచ్చుకుని ఎంవీఏ కన్నా 15.7 శాతం వెనుకబడింది. ఈనేపథ్యంలోనే రాజకీయ లబ్ధికోసం మూడేళ్ల క్రితమే సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి, తిరస్కరించిన మరాఠా రిజర్వేషన్ అంశాన్ని తిరిగి తెరమీదకు తెచ్చారు. ఇండియా కూటమి పశ్చిమ మహారాష్ట్ర (47.8%), విదర్భ (46%), మరాఠ్వాడా (44.7%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించగా, ఎన్‌డీఏ కూటమి థానే, కొంకణి (47.8%), ముంబై (49.3%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించింది. ఉత్తర మహారాష్ట్ర ప్రాంతం లో ఇరు కూటములు దాదాపు సరి సమానంగా ఉన్నాయి. తొమ్మిది ఎస్సీ, ఎస్టీ లోక్‌సభ స్థానాల్లో కేవలం ఒక్క స్థానం మాత్రమే మహాయుతి కూటమి దక్కించుకోగలిగింది. శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలలో శివసేన (యుబిటి) 16.52 శాతం, ఎన్సీపీ (శరద్ పవార్) 19.27 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా శివసేన (ఏక్ నాథ్ షిండే) 12.95 శాతం, ఎన్సీపీ (అజిత్ పవార్) 3.60 శాతం ఓట్లతో వెనకబడ్డాయి.

ప్రజాకర్షక పథకాలు ప్రారంభించి..

పార్లమెంట్ ఎన్నికల వ్యతిరేకతతో అప్రమత్తమైన ముఖ్యమంత్రి షిండే సుమారు లక్ష కోట్లు ఖర్చయ్యే ‘లడ్కీ బహెన్’ వంటి ఏడు ప్రజాకర్షక పథకాలను ప్రారంభించారు. రూ.20,151 కోట్లు రెవెన్యూ లోటు, రూ.1,10,355 కోట్ల ఆర్థిక లోటు, దాదాపు రూ.7 లక్షల కోట్లకు మించిన అప్పుల భారంతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఈ పథకాలు తలకు మించిన భారంగా పరిణమించాయి. కొత్త పథకాల కోసం నిధుల మళ్లింపు వలన ఇప్పటికే అమలులో ఉన్న, ఉదాహరణకు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఇచ్చే పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేశారు. వివిధ ప్రాజెక్ట్ పనులు చేసిన గుత్తేదారులకు దాదాపు రూ.500 కోట్లు బకాయిలు ఉండటం వలన అభివృద్ధి పనులు నెమ్మదించాయి. కావున కేవలం అభివృద్ధి నినాదంతోనో లేదా సంక్షేమ మంత్రంతోనో అధికారంలోకి వచ్చేద్దామనే తంత్రాన్ని ప్రజలు ఈ మధ్య తిరస్కరిస్తున్నారు. ఈ సారి మహారాష్ట్రలో, జార?ండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు.

రాహుల్ గాంధీని దేశం నమ్ముతుంది.. నమ్మాల్సింది కాంగ్రెస్ నాయకులే..!

వరుస ఎన్నికల విజయాలతో దేశంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన భారతీయ జనతా పార్టీని ఇక ఆపే శక్తి దేశంలో లేదు అని బలపడుతున్న దశలో, రాహుల్ గాంధీ రూపంలో కొత్త శక్తి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కొత్త ఆశలు చిగురించాయి. బీజేపీని రాజకీయంగా నిలువరించేందుకు తన శక్తి యుక్తులన్నింటీని ధారపోస్తూ కాంగ్రెస్ పార్టీకి భారీ మరమ్మతులనే చేస్తున్నారు. బలమైన హిందూత్వ ఎజెండాతో దేశం మొత్తం కాషాయికరణతో దూసుకుపోతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న మోడీ లాంటి గ్లామర్ ఉన్న నేతను బలమైన క్యాడర్ ఉన్న పార్టీని ఆర్‌ఎస్ఎస్ లాంటి సంస్థ కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాన్ని రాజకీయంగా ‘ఢీ’ కొట్టడం అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్ద సాహసం చేయడమే అవుతుంది. రాహుల్, కుల గణన ఎజెండాతో ఎలుగెత్తి చాటు తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం రాహుల్ ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణ నపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపరచింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి.

పార్టీని కుటుంబాల చేతిలో పెట్టి..

గడిచిన 3 దశాబ్దాల కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో వచ్చిన రాజకీయ మార్పులు ఏమి లేవు. పాత మూస పద్ధతులతో స్థానిక ఆధిపత్య వర్గాల నిర్మాణంలోనే కాంగ్రెస్ కొనసాగడం ఆ పార్టీకి తీరని నష్టం చేసింది. కానీ మరోవైపు భారతీయ జనతా పార్టీ సోషల్ ఇంజనీరింగ్ ద్వారా అన్ని వర్గాలను ప్రభావితం చేస్తూ బలమైన పార్టీగా ఎదిగింది. కాంగ్రెస్ మాత్రం కేవలం పార్టీ నిర్మాణాన్ని కొన్ని కుటుంబాల చేతిలో పెట్టి అన్ని వర్గాలకు దూరం అయింది. భారతీయ జనతా పార్టీలో మోడీ నాయకత్వం బలపడ్డ కొద్ది రాహుల్ గాంధీ ఇమేజ్ గ్రాఫ్ తగ్గుతూ వచ్చింది. రాహుల్ నాయకత్వం వరుస ఓటములు చవిచూడటం, ఇటు పార్టీలో అటు సోషల్ మీడియాలో రాహుల్ ఇమేజ్‌కు పెద్ద గండి పడింది. అయితే వరుస అపజయాలకు రాహుల్ ఎన్నడూ కృంగిపోలేదు, చాలా హుందాగా ఓటమికి నైతిక బాధ్యత వహించాడు. అపజయాల నుండి విజయానికి బాటలు ఎలా వేయాలో అధ్యయనం చేశాడు.

లౌకిక వాదం ఒక్కటే సరిపోదని..

కాంగ్రెస్ పార్టీకి ఎన్ని అపజయాలు ఎదురైన మొక్క వోని దీక్షతో ముందుకే సాగాడు. పార్లమెంట్ లోపల బయట కాంగ్రెస్ ఉనికిని నిలబెట్టే ప్రయత్నం గట్టిగా చేశాడు. కాంగ్రెస్ పార్టీని బలమైన భావజాలం మాత్రమే నిలబెట్టగలుగుతుందని నమ్మాడు, ఆచరించాడు. అందుకు కావలసిన మేధోమధనం చేశాడు. నిపుణులతో చర్చించాడు. మేధా వుల వద్ద ఆలోచనలు పంచుకున్నాడు. దేశంలోని సోషలిస్టులు, అంబేద్కర్ వాదులు, బుద్ధిస్ట్‌లు, కమ్యూనిస్టు మేధావుల వద్ద ఆధునిక రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. అందుకే లౌకికవాద నినాదం సరిపోదని గ్రహించి సామాజికన్యాయం ఎజెండాను బుజాలకెత్తుకున్నాడు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అనే రెండు ప్రధాన రాజకీయ సూత్రాలను కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో చేర్చాడు. దేశ రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకు డు చేయని సాహసాన్ని భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించాడు. దేశంలో బలమైన భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్రమే సమాధానం చెబుతుందని రాహుల్ గాంధీ విశ్వసించాడు, ఆచరించాడు. ఆయన కృషి కొంతవరకు ఫలించింది. అనుకూల ఫలితాలు కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి.

రాహుల్ వ్యూహాన్ని అర్థం చేసుకోక..

అయితే, రాహుల్ ఉపన్యాసాలు కార్యక్రమాలు ప్రజలను ప్రభావితం చేసినంతగా కాంగ్రెస్ నేతలను ప్రభావితం చేయలేకపోవడం విషాదం. రాహుల్ మాట్లాడుతున్న రాజకీయ భాష మావోయిస్టుల భాష అని సాక్షాత్తూ భారత ప్రధాని అంటున్నారంటే ఆయన ఇమేజ్ రాహుల్ ప్రభ ఎంతమేర పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పు డు మారాల్సింది కాంగ్రెస్ నాయకత్వమే. మొత్తం కాంగ్రెసు పార్టీలో రాహుల్ రాజకీయ పరిభాషను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టే నాయకత్వం కనుచూపు మేరలో కనిపించకపోవడం ఆ పార్టీ సంబంధించినంత వరకు బావ దారిద్ర్యమే. అఖిల భారత కాంగ్రెస్ నుండి తెలంగాణ కాంగ్రెస్ వరకు ఒక్కరంటే ఒక్క నేత కూడా రాహుల్ రాజకీయ వ్యూహాన్ని అర్థం చేసుకున్నట్టు కనిపించరు. సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తి, ఉపాధి కల్పన, నిరుద్యోగం తదితర మౌలిక అంశాలపై రాహుల్ తప్ప ఒక్క నేత కూడా నోరు మెదపరు. కాంగ్రెస్ పార్టీకి దక్షిణాదిన బూస్టింగ్ ఇచ్చిన కర్ణాటక, తెలంగాణలో రాహుల్ ఆలోచన ఎంతవరకు ఆచరణ రూపు దాల్చుతుందన్నది మీడి యాలో కథనాలు చూస్తున్నాం. కులగణన ఎజెండాతో రాహుల్ ఎలుగెత్తి చాటుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మ కు నీరెత్తినట్టు ఉండటం ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణనపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపర్చింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి. ఒకవైపు సామాజిక న్యాయంపై రాహుల్ పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం పాత పద్ధతులు అవలంభిస్తున్నాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ రాజకీయ ఎజెండాను ఆచరణలో పెడితే రాహుల్ పరపతి పెరుగుతుంది. రాహుల్ ఆలోచనలకు భిన్నంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన సాగితే కాంగ్రెస్ పార్టీ తీరని నష్టం జరుగుతుంది. బలమై న భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్ర మే ఎదుర్కోగలుగుతుందన్న సత్యాన్ని రాహుల్ గ్రహించాడు. అలాగే ఆయన ప్రధాన నాయకత్వం కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు దీనిని గ్రహించినప్పుడు మాత్రమే కాంగ్రెస్ బలపడుతుంది. లేకపోతే హర్యానా ఫలితాలే పునరావృతం అవుతాయి. హర్యానా ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు గుణపాఠం. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిణతి చెందాడని దేశం నమ్ముతుంది మారాల్సింది కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే.

ధ్వంస రచన నశించాలి



పిల్లలంటే రేపటి లోకం. చిరునవ్వులకు, శాంతి సామరస్యాలకు సంకేతం. స్నేహశీలతకు, ప్రేమా స్వచ్ఛతలకు ప్రతిరూపాలుగా చెప్పుకుంటాము. పాలబుగ్గల నవ్వులతో అలరారే వారి మోమును చూడగానే ఎవరికైనా మనస్సు ఆనందమయ మవుతుంది. హాసము చిగురిస్తుంది. ఓ చల్లని దీవెనో.. చెంపలపై తీయని ముద్దో పెట్టక మానరు ఎవరైనా ‘పాపం, పుణ్యం, ప్రపంచమార్గం, కష్టం, సౌఖ్యశ్లేషార్థాలూ ఏమీ ఎరుగని’ పువ్వుల్లాంటి వాళ్లను చూస్తూ చూస్తూ ఎలా చిదిమేయబుద్ధి అవుతోంది వాళ్లకు? అన్నన్ని బాంబులను, మిస్సయిల్లను విచక్షణారహితంగా, ఆ ముక్కుపచ్చలారని పిల్లలపైన విసిరి రక్తపుటేరులు పారించడం, విధ్వంస మొందించడం ఎంత దారుణమైన విషయం! యుద్ధానికీ ఓ నీతి ఉంటుంది. సాధారణ ప్రజలు జీవిస్తున్న ప్రాంతాలలో బాంబులు వేయడం, సామూహిక హత్యాకాండకు పూనుకోవడం కిరాతక కృత్యంకాక మరేమి! అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న భీకరదాడికి రక్తనదులు పారుతున్నాయి. సంవత్సర కాలంగా చేస్తున్న ఈ దాడి పాలస్తీనాను దాటి లెబనాన్, బాలా, నుస్రత్ శరణార్థ శిబిరం, ఆజ్ బవైదా ఏరియాల్లో ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించడంతో యాభైఐదు మంది మరణించగా అందులో మహిళలు, పిల్లలే అధికంగా ఉన్నారని తెలుస్తున్నది. మొదటి దాడి నుండి బతికి బయటపడి తప్పించుకుని వెళుతున్న వారిపై మళ్లీ దాడిచేసి మట్టుబెట్టడం, ఇజ్రాయిల్ దాష్టీకాన్ని తెలియజేస్తుంది. గత సంవత్సరకాలంగా ఎంతో మంది పిల్లలు రక్తపు మడుగుల్లో పడి, కూలిన శిథిలాలలో మౌనంగా, అచేతనంగా పడివున్న పసిపిల్లల మృత్యు దృశ్యాలను చూసి దుఃఖించని మానవ హృదయం ఉంటుందా! మన కండ్లముందే దారుణాలు జరిగి పోతున్నాయి. చేతుల్లో కన్నబిడ్డల శవాలను ఎత్తుకుని విలపిస్తున్న తల్లిదండ్రుల దుఃఖపు కేకలు, ఈ ప్రపంచాన ఎవ్వరివైనా ఒకటే కదా! ఆ రోదనను ఓదార్చే తాహతు ఎవరికుంది! ఎవరు తీర్చగలరు వాళ్ల బాధని. విధ్వం సాలలో కూడా విరిగిపడిన శిథిలాల మధ్య విద్య నేర్చుకునేందుకు పరుగులు తీస్తున్న పిల్లల్ని చూస్తే నేర్చుకోవాలన్న కోరిక పిల్లలకు తప్ప మరెవరికి ఉంటుంది? ఈ విధ్వంసకారులు పాఠాలు ఎప్పుడు నేర్చు కుంటారు? యుద్ధ విధ్వంస వ్యూహరచన చేస్తున్న అమానవ దుష్టబుద్ధులకు ఎవరు బుద్ధిచెప్పాలి! ప్రపంచమంతా ఆ కృత్యాలను తిలకిస్తూనే ఉంది. ఎందుకు మానవ హృదయాలు గొంతులెత్తి నినదించడంలేదు మారణకాండను ఆపేవరకు! రేపటి ప్రపంచాన్ని నిర్మూలించే ఈ కర్కశులకు తగిన బుద్ధి చెప్పకుండా, అన్యాయమని ఊరుకుంటే హననం కొనసాగుతూనే ఉంటుంది. ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్ యుద్ధంలోకానీ ప్రపంచంలో దేశాల మధ్య జరిగే యుద్ధాలలో, అంతర్యుద్ధాలలో, మత, జాతి విద్వేష దాడులలో ఎక్కువగా బలి అవుతున్నది పిల్లలు, మహిళలు. బాంబుల భయాలకు ఇల్లూ పొల్లూ వొదిలి, గాయాలతో, ఆకలితో, అనారోగ్యాలతో మరణశయ్యపై విలపిస్తున్న జనగోడు హృదయ విదారకమై వినిపిస్తున్నది. ఇంతటి నరమేధానికి సామ్రాజ్యవాద ఆధిపత్య అహంకారమే కారణము. శాంతి చర్యలకు దేశాలు ఒకవైపు పిలుపునిస్తున్నా, బాంబులు కురిపించే దురహంకారుల వెనుక సామ్రాజ్యవాద దోపిడీ శక్తులు ఉండి ఉసిగొలుపుతున్నాయి. ‘ఇజ్రాయిలో, ఆయిలో/అమెరికా కనుసన్నల్లో/ ఊపిరి పోసుకుంటున్న /మృత్యుగుళిక/ విచ్చుకత్తి విధ్వంసం’ అని కవి వ్యాఖ్యానించింది యదార్థం. అయితే పిల్లలపై ఇంత యుద్ధహింస, మారణహోమం జరుగుతూంటే, ప్రధాన మీడియా, పత్రికలు కూడా పెద్దగా స్పందించడంలేదు. ప్రజలకూ చూసీ చూసీ, సాధారణమై పోయింది. ప్రతిస్పందనలూ పలుచపడిపోతున్నాయి. ఎవరి పనుల్లో వాళ్లు పడిపోతున్నారు. ఎంతో జీవితాన్ని ఇంకా గడపాల్సిన రేపటితరం, కల్మషాలెరుగని పిల్లలు కళ్లముందే రక్తపు ముద్దలవడం, యుద్ధాల మూలంగా దేశాలు విధ్వంసానికి గురవడం మానవజాతికే కళంకం. యుద్ధ దుర్మార్గాలను, ప్రపంచపౌరులంగా వ్యతిరేకించాలి. ప్రపంచశాంతి, సామరస్యాలతో కొనసాగిన నాడే, మనమూ మన ప్రాంతమూ ప్రశాంతంగా ఉంటుంది. అభివృద్ధిని పొందుతుంది. మనకెందుకులే అను కుంటే, రేపు ఈ ద్వేషపూరిత విధ్వంసాలు మన ముందుకూ వస్తాయి. పిల్లలు వర్ధిల్లాలి! విధ్వంసం నశించాలి.

బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!

సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు



సారా అలీఖాన్ - అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిధిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-,

మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది

సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్డ్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

అందాల రాక్షసి బికినీ షో

నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మోత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

EDITOR,
PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-